



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 9, ఆగస్టు, 2025


# ఆత్మీయ 'రక్ష'

నేడు రక్షాబంధన్ వేడుకలు

- ప్రేమ అనుబంధాలను చాటుతున్న పండుగ
- ఆధునిక కాలంలోను తగ్గని ఆదరణ
- కొరియర్ల ద్వారా తమ వారికి రాఖీలు పంపుతున్న వైన్యం
- సోషల్ మీడియాలోనూ శుభాకాంక్షలు వెల్లువ
- అంతరాలు లేని అనుబంధం

చంద్రుగొండ సూర్య(మేజర్ న్యూస్)- బుడిబుడి అడుగుల ప్రాయం నుంచి... ప్రాణం ఉన్నంతవరకు ప్రేమాభిమానంతో సాగేదే రక్తసబంధం. అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్. సోదరుడు సుఖసంతోషాలతో ఉంటూ తనకు రక్షగా నిలవాలని ఆడబిడ్డ మనస్ఫూర్తిగా దీవిస్తూ రాఖీ కడుతుంది.అందుబాటులో లేని సోదరుల కోసం పరితపిస్తూ వారు ఎంత దూరంలో ఉన్నా వెళ్లేవారు కొందరైతే....తోడబుట్టిన వారు ఎక్కడున్నా తన రాఖీ వారి చేతికి అందాలని తపించే సోదరీమణులు మరికొందరు...వయోభారం ఇబ్బంది పెట్టిన అన్నదమ్ముల వద్దకు చేరాలని తపించేవారు ఇంకొందరు... రక్తం పంచుకొని పుట్టకున్నా అక్కా చెల్లి అని ఆప్యాయంగా పిలిచే ఈ బంధానికి కుల,మత భేదాలు ఉండవు.అలాంటి ఆప్యాయత అభిమానం అనురాగాల వేడుక రాఖీ.. రాఖీ పండుగ నేపథ్యంలో సూర్య తెలుగు దినపత్రికలో 'ప్రత్యేక కథనం'......

వివరాలు 2లో..



## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు
# మంత్రి పొంగులేటి రాఖీ శుభాకాంక్షలు



ఖమ్మం ఖమ్మం సూర్య బ్యూరో : సోదరసోదరీమణుల మధ్య బంధాన్ని మరింత బలపరిచే రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ పండుగ సోదరసోదరీమణుల మధ్య స్నేహం, ప్రేమ, పరస్పర రక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు. కుటుంబ విలువలు, ఆప్యాయతలు పెంపొందించే ఈ పండుగ అందరికీ ఆనందం, ఐక్యతను అందించాలని ఆకాంక్షించారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- జిల్లా ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- ఖమ్మం జిల్లా ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం సూర్య బ్యూరో : ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సుడా క్రింద జిల్లా ఆసుపత్రిలో 13 అభివృద్ధి పనులు 25 కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. 23 కోట్ల 75 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. తక్కువ ఖర్చుతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడే యంత్రాల కొనుగోలు, ఇతర సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని, అవసరమైన నిధులను తప్పనిసరిగా మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.

2వ పేజీలో...





# డ్రైనేజ్ అవసరం లేదంటూరా...?

- పేరాయి గూడెం డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తం
- అడ్డగోలుగా ప్రవహిస్తున్న మురికి నీరు
- ఇబ్బందుల నడుమ కొట్టుమిట్టాడుతున్న ప్రజానీకం

అశ్వరావుపేటటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - అశ్వరావుపేట మున్సిపాలిటీగా గుర్రాల చెరువు, పేరాయి గూడెం, మూడు పంచాయతీలు కలిపి మున్సిపాలిటీగా ఆవిర్భవించిన సంగతి విధితమే. పేరాయి గూడెంలో అక్కడ అక్కడ కొంత డ్రైనేజీ వ్యవస్థ ఉన్న, పెద్ద మొత్తంలో నీటిని ప్రవహింపజేసే డ్రైనేజ్ లేకపోవడంతో ఒక చిన్న పిల్ల కాలువ లాగా నీరు ప్రవహిస్తుంది.

2లో






# బట్టబయలైన భారీ మోసం

- లోన్ ఇప్పిస్తామంటూ మహిళ వద్ద రూ 2 లక్షలు స్వాహా
- ఒక్కొక్కరిగా బయటకు రానున్న బాధితులు
- ఇంకా మిగిలి ఉన్న బాధితుల లిస్ట్
- ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు

2లో

# బట్టబయలైన భారీ మోసం

మొదటి పేజీ తరువాయి

**అశ్వారావుపేట ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వారావుపేట పట్టణంలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ఇటీవల ప్రజలు అవసరాల నిమిత్తం, వ్యాపార నిమిత్తం, గృహ రుణాలు ఎక్కువగా తీసుకుంటున్న సంగతి తెలిసిందే దానిని అదునుగా చేసుకొని అశ్వరావుపేట కు చెందిన ఇద్దరు వ్యక్తులు అశ్వరావుపేట నందమూరి కాలనీకి చెందిన ఒక మహిళకు ఒక ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీ ద్వారా సుమారు రూ 7 లక్షలు హౌసింగ్ లోన్ ఇప్పిస్తామని నమ్మబలికి వారి వద్ద నుండి బ్యాంకు లోను తీసుకున్నటకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్ మీద బాధితుల సంతకాలతో కూడిన చెక్కులు తీసుకొని లోన్ మంజూరు చేపించారు, ఇదిలా ఉండగా ఆ లోన్ మొత్తాన్ని ఏజెంట్ గా వ్యవహరిస్తున్న వ్యక్తి తమ సొంత ఎకౌంట్లోకి బదిలీ చేపించుకొని బాధితులకు లోన్ మొత్తం ఒకేసారి రాదని విడతల వారీగా తమ ఖాతాలో జమవుతుందని తెలిపి, వారి వద్ద నుండి రూ 2లక్షలను కాజేశారు. బాధితులకు లోన్ తరువాత రుణానికి గాను చెల్లించవలసిన కిస్తీల భారం ఎక్కువైపోతుండగా బ్యాంకు వారు నుండి నోటీసులు కూడా వస్తున్నాయి. ఈ వ్యవహారంలో బాధితులు బ్యాంకు వారిని సంప్రదించగా మొత్తం బండారం బయటపడింది. బాధితురాలి వద్ద నుండి ఫిర్యాదుతో పోలీసులు విచారించగా మరొక బాధితుడు కూడా ఇదే తరహాలో తనకు మోసం జరిగిందంటూ పోలీసులను ఆశ్రయించాడు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై యయాతి రాజు తెలియజేశారు.

## నియోజకవర్గ ప్రజలకు రాఖీపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ రాఖీపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. రక్షాబంధన్ పండుగ సోదర, సోదరీమణుల ఆప్యాయతకు ప్రతీకగా నిలుస్తుందని, ఆడబిడ్డలు జీవితాంతం తమ తోబుట్టువులు తమకు అండగా ఉంటూ అనురాగంతో జరుపుకునే గొప్ప పండుగ అని ఆమె అన్నారు.

# బాలికలు అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలి

**జిల్లాకు మన ఊరుకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుక రావాలి**

**క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే**



**పట్టుదల కృషి తనను విజయం వైపు నడిపిస్తుంది**

**భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్**

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** అంతర్జాతీయ క్రీడల్లో బాలబాలికలు పాల్గొని విజేతలుగా నిలిచి మన జిల్లాకు మన ఊరుకు మంచి పేరు తీసుకురావాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్ అన్నారు. కృషి, పట్టుదల తపన ఉంటే విజయం సొంతం అవుతుందని, సాధ్యం కాని పనులను కూడా సులభంగా సాధిస్తారని తెలిపారు.క్రీడలలో కూడా గెలుపు ఓటములు సహజమని, ఓటమి, అనుభవాన్ని నేర్పుతుందని, దీనితో మరింత పట్టుదల పెరిగిపోతుందని ఓటమి పాలైన ఎవరైనా సరే కసితో విజయాన్ని సొంతం చేసుకోవడానికి ముందుకు సాగాలని సూచించారు. ఏదైనా ఓటమి జరిగినప్పుడు దానిని మనసులో పెట్టుకోకుండా విజయం కొరకు పోరాడితే తప్పకుండా విజేతలుగా నిలుస్తారని ఆయన తెలిపారు. శుక్రవారం తన చాంబర్లో హనుమకొండలో జరిగినటువంటి 34వ సౌత్ జోన్ మీట్ లో రాష్ట్రస్థాయి పోటీలలో భద్రాచలానికి చెందిన బట్ట ప్రసాద్ కుమార్తె బట్ట వృద్విక జావలిన్ త్రో లో రెండవ స్థానం, ఎస్కే మస్తాన్ వల్లి కుమార్తె ఎస్.కె.అమ్రిన్ 100 మీటర్ హ్యాండిల్స్ లో రెండవ స్థానం, జావ్ లెన్త్రోలో రెండవ స్థానంలో గెలిచి పథకాలను సాధించారని తెలియజేశారు.ఈ క్రమంలో బాలికలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన కోచులను బాలికలను ఐటీడీఏ పీవో ప్రత్యేకంగా అభినందించారు. ఈ బాలికలను స్ఫూర్తిగా తీసుకొని తోటి పిల్లలు కూడా వారికి ఇష్టమైన క్రీడలలో ప్రత్యేక శిక్షణ తీసుకొని అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని పథకాలు సాధించి భద్రాచలానికి, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని సూచించారు.ఈ నేపథ్యంలో ఐటిడిఏ పిఓ ను బలబాలికలు సత్కరించారు.ఈ కార్యక్రమంలో కుంజ ధర్మ, గుండు శరత్, కనితి రాధ, కోడి శ్రీదేవి, మీడియం నాగమణి కోచులు జున్ను, గిరి ప్రసాద్ విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ 'రక్ష'

మొదటి పేజీ తరువాయి

మానవ సంబంధాలు దిగజారిపోతున్న రోజుల్లో రాఖీలాంటి పండుగ అనుబంధాలను గుర్తు చేస్తున్నాయి.అక్కాచెల్లెళ్ల మధ్య అనురాగాన్ని పెంచి అంతరించిపోతున్న ఆత్మీయ బంధాలకు ఊపిరి పోసే వేడుకే రక్షాబంధన్. ఈ ప్రేమానురాగాల పండుగతో తమకు విడదీయరాని బంధం ఉన్నదని పలువురు సోదర సోదరీమణులు పేర్కొంటున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ జరుపుకునే ఈ ఉత్సాహం శనివారం నిర్వహించనున్నారు.ఈ పర్వదినం కోసం మార్కెట్లో వివిధ వర్ణాలు ప్రత్యేక ఆకర్షణలతో కూడిన రాఖీలు కొలువుదీరాయి.ఆత్మీయ ఉత్సవం కోసం శుక్రవారం తమకు నచ్చిన రాఖీలను కొనుగోలు చేయడంలో మహిళలు నిమగ్నమయ్యారు.అక్క తమ్ముళ్లు,అన్నా చెల్లెలు ప్రేమను రాగాలకు ప్రతీకగా జరుపుకునే ఈ పండగ రక్షాబంధన్. సోదరి తన సోదరుడు ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటే, సోదరి కట్టిన రక్షాబంధన్ స్వీకరించిన సోదరుడు తానెప్పుడూ సోదరికి రక్షగా ఉంటానని ఈ పండుగ ద్వారా తెలియజేస్తారు. సమాజంలో నానాటికి బంధాలు అనుబంధాలు దూరమవుతున్న తరుణంలో రక్షాబంధన్ అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల అనుబంధాలను బలోపేతం చేస్తుంది.సోదర సోదరీమణుల మధ్య ఉండే అనుబంధాలు ప్రేమను రాగాలకు అద్దం పట్టే పండుగ కావడంతో మానవ సంబంధాలు మెరుగుదలకు విచక్షణకు ఇది ఎంతో దోహదం చేస్తుంది.ఆత్మీయుల మధ్య అనుబంధానికి ఐకమత్యానికి పరస్పర సహకారానికి చిహ్నంగా నిలుస్తుంది.రాఖీ పండుగ ఆధునిక కాలంలోనూ ఎక్కడ ఉన్న తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టేందుకు అక్కా చెల్లెలు తరలి వస్తుంటారు. అలాగే విదేశాల్లో ఉన్న వారు సైతం కొరియర్ లోను తమ వారికి రాఖీలు పంపిస్తూ అనుబంధాలను చాటి చెబుతున్నారు. ఫేసుబుక్,వాట్స్ అప్, ఇన్స్టాగ్రామ్, ట్విటర్ల లోను వెలువెత్తుతున్నాయి..

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలి

మొదటి పేజీ తరువాయి



ఖమ్మం ఆసుపత్రి నందు పేషెంట్లకు ఉపయోగపడే విధంగా టాయిలెట్స్ మరమ్మత్తు పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా ఆసుపత్రిలోని వివిధ విభాగాల్లో అందుబాటులో ఉన్న యంత్రాలు, వాటి ప్రస్తుత స్థితి గతులపై రిపోర్ట్ తయారు చేయాలని, మరమ్మత్తుకు గురైన యంత్రాలను బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన ఇన్ ఫ్రా సౌకర్యాలపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన్నారు. ప్రజలలో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించేందుకు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చాలా కీలకమని, మన ఆసుపత్రికి కార్పొరేట్ లుక్ తీసుకుని రావాలని అన్నారు. ఆసుపత్రి అంతర్గతంగా సిసి రోడ్ల నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని, డి.ఎం.ఎఫ్.టీ. లేదా ఇతర నిధుల నుంచి మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎం. నరేందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వివిధ విభాగాల అధిపతులు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ అవసరం లేదంటారా...?

మొదటి పేజీ తరువాయి

ఇదిలా ఉండగా పేరాయి గూడెం లో వర్షపు నీరు, మురికి నీరు ప్రవహించడానికి డ్రైనేజీ లేకపోవడం గమనార్హం. ఖమ్మం మెయిన్ రోడ్డు నుంచి తీసుకొని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర నుండి క్రిందకు వచ్చే నీరు మొత్తం పేరాయి గూడెం మార్గంగా హొసన్నా మందిరం రోడ్డుకు దారి మళ్ళీ ఒకే దారి గుండా కాకుండా వేరువేరు విధాలుగా దిశ మార్చుకొని ప్రైవేటు భూములలోనికి మీదుగా ప్రవహించుకుంటూపోయి జంగారెడ్డిగూడెం రోడ్డుకు వచ్చేసరికి ఒక దుకాణం పక్కన కొంతమేర స్టోరేజ్ ల నీరు నిలిచిపోతూ, కొంత ప్రవాహం పెరిగేటప్పటికీ ఆ నీరు చిన్నగా దిగువకు పోయి మెరుపు కాలనీ దగ్గరలో ఉన్న చెరువులో ఆ నీరు మొత్తం చేరుకుంటుంది.ప్రవేట్ భూములకు సంబంధించి మధ్యతరగతి వారికి చెందిన భూములలోనే ఈ నీరు ప్రవహించటంతో వారు ఇళ్ల నిర్మాణం చేసుకోవడానికి అనేక అవస్థలు పడాల్సి వస్తుంది. ఆ నీరు ప్రవహించే స్థలాలలో ఇంటి నిర్మాణం ఇబ్బందికరంగా ఉండటంతో ఆ ఆలోచన కూడా యజమానులు వదులుకోవాల్సి వస్తుంది. ఇదిలా ఉండగా కొంతమేర అధికారులు, స్థానిక శాసనసభ్యులు స్పందించి ఈ డ్రైన్ వ్యవస్థను పరిశీలించి, శాశ్వత పరిష్కారం అందించవలసిందిగా ప్రజలు వేడుకుంటున్నారు.

**భవనాలకు తప్పని పెను ప్రమాదం**



ఈ మురికి నీరు ప్రవహిస్తున్న క్రమంలో వర్షాకాలం వర్షాలు ఎక్కువగా పడటంతో మురికినీరుకు వర్షాధారిత నీరు కూడా తోడే ఒక ప్రవాహంలో మారి అడ్డు అదుపు లేకుండా ప్రవహిస్తుంది. చుట్టుపక్కల ఇళ్లకు సైతం ఆ నీటి తాకిడి తగిలి భవనాలు కుంగుతున్న పరిస్థితి ఏర్పడుతుంది. భవనం పడిపోతుందేమోనన్న భయంతో యజమానులు సైతం భవనానికి లక్షలు వెచ్చించి చుట్టూ సపోర్టుల నిర్మాణం చేపట్టక తప్పడం లేదు. కట్టుకున్న ఇల్లు ఎక్కడ కూలిపోతుందో అని సపోర్ట్ గోడలు కట్టడం దానికి లక్షలు ఖర్చు అవడం శిరోభారంగా మారిందని భవన యజమానులు వాపోతున్నారు.

# చంద్రుగొండ కలం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక





**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్) –** చంద్రుగొండ మండలం కలం ప్రెస్ క్లబ్ నూతన కమిటీని శుక్రవారం క్లబ్ బాధ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో క్లబ్ అధ్యక్షుడిగా గుగులోత్ బలరాం నాయక్, మండల ప్రధాన కార్యదర్శిగా ఎస్.కే జాఫర్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా సోమనపల్లి వెంకటేశ్వర్లు, సయ్యద్ నూరే రబ్బాని, మహ్మద్ పాషా, డి లక్ష్మణ్, రాచకొండ నాగేశ్వరరావు, కొడుమూరి సత్యనారాయణ, తాళ్ళూరి రాందాస్, కంచర్ల కృష్ణ ప్రసాద్, బరగడి వీరభద్రమ్, తేజావత్ వెంకటేశ్వర్లు, శ్రీరాం రమేష్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ప్రగతి విద్యాలయంలో ఘనంగా రక్షాబంధన్



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయంలో కరస్పాండెంట్ తాటిపల్లి సత్యం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులకు విద్యార్థినిలు సామూహికంగా రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టాయిలెట్ల వినియోగంపై అవగాహన కార్యక్రమం

## బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన శ్రేయస్కరం కాదు

## మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్




ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) - బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన మానవాళికి అంత శ్రేయస్కరం కాదని ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ అన్నారు. స్థానిక జగదాంబ సెంటర్ ఆటో పాయింట్ పబ్లిక్ టాయిలెట్ వద్ద నిర్వహించిన పబ్లిక్ టాయిలెట్స్ ల నియోగ అవగాహన కార్యక్రమంలో శ్రీకాంత్ మాట్లాడారు. ముఖ్యంగా బాటసారులు మరియు ప్రయాణం చేసేవారు పబ్లిక్ టాయిలెట్స్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. అసలే ఇది వర్షాకాలం సీజన్ కాబట్టి అశుభ్రత మూలంగా రకరకాల అంటూ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నదని ఆయన అన్నారు.కాబట్టి జగదంబ సెంటర్ సమీప ప్రజలు, బాటసారులు పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించుకోవాలని కోరారు. అదేవిధంగా ఈ టాయిలెట్స్ ను శుభ్రపరిచే నిర్వాహకులు ప్రతిరోజు పెనాయిల్, బ్లీచింగ్ పౌడర్ వాడి శుభ్రంగా ఉంచాలని ఆజ్ఞాపించారు.

# మడత నివాసంలో ఘనంగా వరలక్ష్మి వ్రతం



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం రోజున మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమ వెంకట్ గౌడ్ దంపతులు తమ కుమార్తె ఆధ్యతో కలిసి వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ప్రతిమను ఆకర్షణీయమైన పట్టు వస్త్రాలతో అలంకరించి పూలు, పండ్లు, నైవేద్యాన్ని సమర్పించారు.పూజ అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని బంధు,మిత్రులకు అందజేశారు. ప్రతి ఇంట నియమ నిష్ఠలతో జరుపుకునేఈ వరలక్ష్మి వ్రతం మూలంగా ఆయు రారోగ్యాలతోపాటు, సిరి సంపదలు చేకూరుతాయన్న ప్రచారం కొనసాగుతున్నదంతో ఈ వ్రతానికి అత్యంత ప్రాచుర్యం నెలకొన్నది.

# మార్గదర్శినిలో ఘనంగా రాఖీ






ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) - పట్టణంలోని మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్లో రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. పాఠశాలలోని నర్సరీ నుంచి పదవ తరగతి వరకు అన్న చెల్లెల ఆత్మీయత అనురాగాలు వెల్లి విరిసేలా విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు సోదర భావంతో ఆత్మీయ అనురాగాలతో కలిసి మెలిసి ఉండాలని విద్యార్థులందరికీ రాఖీ విశిష్టతను తెలియజేసేందుకు రాఖీ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు.

# అనుబంధానికి ప్రతీగా రాఖీ పండుగ

## భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్..



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) - అన్నా చెల్లెల అనుబంధం, ప్రేమ అనురాగానికి ప్రతీక రాఖీ పండుగ జరుపుకుంటారని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ తెలిపారు. ఏజెన్సీ ఏరియాలోని మారుమూల ఆదివాసి గ్రామాల లో రాఖీ పండగ జరుపుకుంటున్న అన్నా, చెల్లెలు, విద్యార్థిని, విద్యార్థులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా, చెల్లెలు ప్రేమానురాగాలతో, దశబ్దల కాలం నుండి వారి మధ్యలో దూరము ఏర్పడిన కూడ ఈ రక్షణ బంధం కలుపుతుందన్నారు. అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ అన్నా చెల్లెలు కలిపి ప్రేమ అనుబంధాన్ని మరింత పెంచుతుందని తెలిపారు. నాకు నీవు రక్ష ,నీకు నేను రక్ష, ఇద్దరము కలిసి దేశానికి రక్ష, అనే సోదరీ, సోదరా భావంతో రాఖీ పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనలో పాల్గొన్న మంగీలాల్ నాయక్

## కాంగ్రెస్ పేదల కలను సాకారం చేసిందన్న మండల అధ్యక్షుడు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - మండలంలోని శంభునిగూడెం గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ పాల్గొన్నారు. భూమి పూజలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గ శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నారని,పేదల సంక్షేమమే లక్ష్యంగా పథకాలను అందిస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారిగా ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ నిరంతరమైందిగా పేర్కొన్నారు.ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి సూచనలతో మండలంలోని శంభునిగూడెం,గాంధీనగర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగిందని మంగీలాల్ నాయక్ తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంగీలాల్ నాయక్ ను లబ్ధిదారులు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొరసా రమేష్, ఉసికెల వెంకటేశ్వర్లు, మాలోతు నరేష్, మల్కం వీరభద్రం, అనంతారం మాజీ సర్పంచ్ ఈసాల వెంకటేశ్వర్లు, తాటి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగ ఉద్యోగులకు బదిలీల నుండి మినహాయింపు ఇచ్చిన ప్రభుత్వం



## హర్షం వ్యక్తం చేసిన జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మా

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) : తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వికలాంగ ఉద్యోగులకు సాధారణ బదిలీల నుంచి మినహాయింపు ఇస్తూ శుభవార్త అందించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రకటనపై దివ్యాంగ ఉద్యోగుల ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మా హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం వికలాంగ హక్కుల చట్టం 2016ప్రకారం బదిలీల విషయంలో కీలక నిర్ణయం తీసుకుందని, ఇందుకు సంబంధించి జీవో గెజిట్ జారీ చేయడం జరిగిందన్నారు. అంగవైకల్యం కలిగిన ప్రభుత్వ ఉద్యోగులు ఇకపై సాధారణ బదిలీలకు లోబడాల్సిన అవసరం లేదని, 70శాతం లేదా అంతకంటే ఎక్కువ ఉన్న ఉద్యోగులు బదిలీలకు అనర్హులని వారు తెలియజేశారు. దివ్యాంగ ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై జిల్లా దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం మిక్కిలి హర్షం వ్యక్తం చేస్తోందన్నారు. వికలాంగ హక్కుల పరిరక్షణకు రాష్ట్రప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని, ఇందుకు కారకులైన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి అట్లూరి లక్ష్మణ్, ఛైర్మన్ వీరయ్య వర్మ, రాష్ట్ర దివ్యాంగ సంఘ బాధ్యులు లక్ష్మణ్, హబీబ్ మియాలకు జిల్లా దివ్యాంగ ఉద్యోగుల ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మా ధన్యవాదాలు తెలియజేశారు.

# కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ఐ ఆర్ పద్ధతిని వెంటనే రద్దు చేయాలి

## భద్రాచలం అంబేద్కర్ విగ్రహ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టిన సిపిఎం



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) - కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల సమగ్ర సవరణ ఎస్,ఐ ఆర్, విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఎం భద్రాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు బాల నర్సారెడ్డి కేంద్రఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల సమగ్ర సవరణ విధానానికి వ్యతిరేకంగా భద్రాచలం పట్టణంలో డా,బి,ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బండారు శరత్ బాబు అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ నేపథ్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ,ఎంబి నర్సారెడ్డి , ప్రసంగించారు.త్వరలోబీహార్ లో జరగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీహార్ రాష్ట్రంలో అధికారాన్ని ఏ విధంగా అయినా చేపట్టాలనే ఉద్దేశంతో బీహార్లో ప్రస్తుతం అధికారంలో ఉన్నబిజెపి, ఎన్డీఏ, ప్రభుత్వం అనేక కుట్రలు పన్నుతూ ఎన్నికల సంఘాన్ని మోదీ తన మంత్రంతో తమ వైపు తిప్పుకొని ఎన్నికల్లో గెలుస్తూ వస్తున్నాడన్నారు.బీహార్ రాష్ట్ర ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస పోయారనే నెపంతో బడుగు బలహీన వర్గాల ఓట్లు ఒక మతానికి సంబంధించిన వారి ఓట్లు ఏకపక్షంగా సుమారు 65 లక్షల ఓట్లను తొలగించడం దుర్మార్గమైన చర్య అని ఆయన ధ్వజమెత్తారు.సిపిఎం పార్టీ ఎస్ఐఆర్ విధానాన్ని వెంటనే రద్దు చెయ్యాలని, గతంలో తొలగించిన ఓటర్లను తిరిగి కొనసాగించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్నిఆయన డిమాండ్ చేశారు.బీహార్ రాష్ట్ర ప్రజలు కొందరు వారి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి తిరిగి తమ సొంత రాష్ట్రానికి చేరుకుంటారు.కాని ఇదే అదునుగా భావించి స్థానికంగా ఉండటం లేదని వారి ఓట్లు అన్ని తొలగించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.అలాగే ప్రత్యేకంగా ఒక మతం వారు వేరే ప్రాంతాల నుంచి వలస వచ్చారని ఆరోపణలతో వారి ఓట్లను కూడ తొలగించడం సరైన విధానం కాదని ఎస్ఐఆర్ విధానం వెంటనే రద్దుపరిచి ఎన్నికల సంఘం నిష్పక్ష పాతంగా వ్యవహరించాలని కోరారు.కేంద్ర ఎన్నికల సంఘంకు స్వతంత్రంగా వ్యవహరించే అధికారం ఉందని పార్టీలకతీతంగా పనిచేయాలని సూచించారు. ఇటీవల మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో కూడా పోలైన ఓట్ల కంటే కౌంటింగ్ లోఅరు శాతం ఓట్లు ఎక్కువ వచ్చాయని అందువల్లనే అక్కడ బిజెపి ఎన్డీఏ కూటమి గెలిచిందని సంబరం పడుతున్నారుతప్ప..కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్య దర్శి వర్గసభ్యులు వై, వెంకట్రామారావు, పట్టణ కమిటీ సభ్యులు ఎన్ ,నాగరాజు, కోలగాని రమేష్, కోరాడ శ్రీనివాస్, ఎస్ డి ఫిరోజ్, ఎస్ అజయ్ కుమార్ ,డి రాఘవయ్య ,రవి, మురళీకృష్ణ ,నాగమ్మ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూల దినోత్సవంపై అవగాహన



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్ సమక్షంలో నులిపురుగుల నివారణ దినోత్సవం పై డాక్టర్ సంఘమిత్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటి నుంచి 19 ఏళ్ల వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. అనారోగ్యంతో బాధపడే విద్యార్థులకు మాత్రలు వేయకూడదని ఆశ వర్కర్లను కోరారు. ఈ మాత్రం కారణంగా పిల్లల్లో శారీరకం మానసిక అభివృద్ధి ఉంటుందని, రక్తహీనత నుంచి రక్షింపబడతారని ఒకటి నుంచి రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్రను, మూడు నుంచి 19 ఏళ్ల చిన్నారులకు ఒక పూర్తి మాత్రను ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు.

## కుమారుడి జ్ఞాపకార్థం పారిశుద్ధ్య కార్మికులకు బియ్యం బస్తాలు పంపిణి చేసిన మంద వెంకటేశ్వర్లు




మంద రాకేష్ చిత్రపటానికి నివాళులర్పించిన వాసిరెడ్డి మురళి

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** మండలంలో విద్యానగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంద రాజేష్ 2 వ వర్ధంతి వేడుకలు మంద వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల సిపిఐ కార్యదర్శి వాసిరెడ్డి మురళి పాల్గొన్నారు. మంద రాజేష్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాజేష్ తండ్రి మంద వెంకటేశ్వర్లు భద్రాద్రి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఆయన కుమారుడు మంద రాకేష్ 2 సంవత్సరాల క్రితం మరణించగా, కుమారుడి జ్ఞాపకార్థం మండలంలోని విద్యానగర్ పంచాయతీలో పనిచేస్తున్న 26 మంది పారిశుద్ధ్య కార్మికులకు 26 బియ్యం బస్తాలను సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, సిపిఐ నాయకులు జలీల్ పాషా, భవాని ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి మురళి మాట్లాడుతు కనీస వేతనాలు రానప్పటికీ తమ ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా పంచాయతీని ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికుల కష్టాలను తెలుసుకుని కుమారుడి జ్ఞాపకార్థంగా ప్రతి ఒక్కరికి బియ్యం బస్తాలను అందిచడాన్ని అభినందించారు. మంద వెంకటేశ్వర్లు కు వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పారు. మంద వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన కుమారుడి ఆలోచనలకు అనుగుణంగా ప్రతి సంవత్సరం పేదలకు లబ్ది చేకూరె కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మంద సుజాత, మంద గణేష్, గోపి చందర్, రియల్ ఎస్టేట్ పాషా, పంచాయతీ సిబ్బంది అమర్, రామకృష్ణ, కిషోర్, శ్రీను, సురేష్, పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## మంద రాజశేఖర్ వివాహ వేడుకకు హాజరైన లేళ్ల వెంకటరెడ్డి



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మంద రాజశేఖర్ పూజ వివాహ వేడుకకు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సొసైటీ మాజీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,తెలంగాణ ఉద్యమకారులు వేల్పుల నరసింహారావు,మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు,మంద దేవేందర్,వేల్పుల రవికుమార్,మంద రాములు, సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

## ఇమామ్ మౌజన్ల వేతనాల పునరుద్ధరణకు గడువు పెంపు



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్రం లోని మసీదులలో సేవలు అందిస్తున్న ఇమామ్, మౌజన్ల గౌరవ వేతనాలను పునరుద్ధరణ చేసేందుకు గడువు తేదీని జులై 31 నుండి ఆగస్టు 31 వరకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు పొడగించడం జరిగిందని అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అమీర్ ఖాద్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా మసీదులలో సేవలందిస్తున్న ఇమాం, మౌజన్ లు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జిల్లాలోని వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్లకు అందజేయాలన్నారు. కాగా అమీర్ ఖాద్రి మాట్లాడుతూ ఇమామ్,మౌజన్ల ఇన్కమ్ సర్టిఫికెట్ అందజేయాలని మరిన్ని వివరాల కోసం అంజుమన్ ప్రెసిడెంట్ అమీర్ ఖాద్రిని 8499882786 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిసార్, సయ్యద్ ఫైజుద్దీన్, జమాల్, హమీద్, బాబు జాని ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసు నమోదు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలో ఓ వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ తెలిపారు. శుక్రవారం ఆయన పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఓ వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివరామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై జర పైలం

### డాక్టర్ సంఘమిత్ర



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలోని జిన్నెలగూడెం గ్రామంలో ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు ఇంటింటి సర్వే చేసి నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ప్రజలు ఎవ్వటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి చుట్టుపక్కల ఆవరణలో నీటి తొట్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

## కాపు సీతాలక్ష్మి ఇంట ఘనంగా వరలక్ష్మి వ్రతం..




**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్ ) –**మున్సిపాలిటీ పరిధిలోని రామవరంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ ఇంట శ్రావణమాసం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహాలక్ష్మి అమ్మవారికి, తులసి మాతకు విశిష్ట పూజలు నిర్వహించారు.విశిష్ట పూజల అనంతరం స్థానిక మహిళా ముత్తైదువులకు ఆకు,వక్క, పసుపు ,కుంకుమ, గాజులు పండ్లు పూలతో వాయనాలు ఇచ్చారు.ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి కొత్తగూడెం పట్టణ మహిళలకు శ్రావణమాసం వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు తెలిపారు.హిందూ సంప్రదాయంలో ఎంతో విశిష్టత సంతరించుకున్నటువంటి,ముఖ్యంగా స్త్రీలు ఆచరించే ఒక ముఖ్యమైన వ్రతం వరలక్ష్మీ వ్రతమని, లక్ష్మీదేవిని నిష్టతో, భక్తి శ్రద్ధలతో విశ్వాసంతో పూజిస్తే భోగభాగ్యాలు కలుగుతాయని తెలిపారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో బాధితుడిని పరామర్శించిన ఫజల్ బక్షి



**చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్)–** అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, శుక్రవారం కిడ్నీ బాధితుడిని పరామర్శించారు. చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి చెందిన ఆంగోత్ రమేష్ కిడ్నీ సమస్యలతో బాధపడుతూ ప్రైవేటు హాస్పిటల్ లో వైద్యం చేయించుకుని ఇంటికి తిరిగి వచ్చాడు. ఇదే విషయం ఎమ్మెల్యే దృష్టికి రాగా వెంటనే మండల కాంగ్రెస్ నాయకులకు ఫోన్ చేసి బాధితుడిని పరామర్శించాలని ఆదేశించారు. దీంతో రమేష్ ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు బోర్రా సురేష్, అన్నపురెడ్డి మండల సేవాదళ్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, గ్రామ శాఖ అధ్యక్షులు కారం చిట్టిబాబు, కిషన్, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు ఘనంగా పంచామృతములతో అభిషేకం




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–**శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని గుండాల మండల కేంద్రంలో గ్రామ దేవతలైన బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లులకు ముత్యాలమ్మ తల్లి గుడి నిర్మాణదాత మండల కేంద్రానికి చెందిన తిరుక్కోతూరు వెంకటేశ్వర్లు (పట్వారి వెంకన్న), హరిప్రియ దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నైవేద్యం సమర్పించి పంచామృతములతో ఘనంగా అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## రామిశెట్టి సైదయ్య ను పరామర్శించిన కలం ప్రెస్ క్లబ్ సభ్యులు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** ఇటీవల అవస్థకు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రుగొండ నమస్తే తెలంగాణ రిపోర్టర్ రామిశెట్టి సైదయ్య ను చంద్రుగొండ మండలం కలం ప్రెస్ క్లబ్ లు తిప్పనపల్లి లోని ఆయన నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గుగులోత్ బలరాం నాయక్, షేక్ జాఫర్, క్లబ్ సభ్యులు సయ్యద్ నూరే రబ్బాని, మహ్మద్ పాషా, తాళ్ళూరి రాందాస్, రాచకొండ నాగేశ్వరరావు, కొదుమూరి సత్యనారాయణ, బరగడి వీరభద్రమ్, డి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## భూక్యా వీరభద్రంను పరామర్శించిన బిఆర్ఎస్ నేత గిరిబాబు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) :** సిపిఎం పార్టీ వైరాడివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రాన్ని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వైరా నియోజకవర్గ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన భూక్యా వీరభద్రం వైరాలోని ఆయన నివాసంలో విశ్రాంతి పొందుతున్నారు.వీరభద్రం గాయపడిన సమాచారం తెలిసిన గిరిబాబు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# ఆగస్టు 12న జాబ్ మేళా నిర్వహణ ....

**-జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**
**-అపోలో హోమ్ కేర్ లో ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు అపోలో హోమ్ కేర్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఆగస్టు 12న మంగళవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో హోమ్ కేర్ లో హోమ్ కేర్ నర్సులు (30) ఖాళీలకు గాను జిడిఏ., ఎంపిహెచ్ డబ్ల్యు., డిపిహెచ్ఎంఏ., జిఎన్ఎం. అర్హత గల వారు, నర్సింగ్ సూపర్వైజర్ (2) ఖాళీలకు గాను జిఎన్ఎం., పీబిఎస్సీ., బీఎస్సీ/ఎంఎస్సీ నర్సింగ్ అర్హత గల వారు, బయో మెడికల్ ఎగ్జిక్యూటివ్ (2) ఖాళీలకు గాను బీటెక్ బయో మెడికల్ అర్హత గల 18 నుండి 30 సంవత్సరాల యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మంలో ఉన్నాయని, ఎంపికైన వారికి వేతనం 25 వేల నుండి 42 వేల వరకు ఉంటుందని తెలిపారు. మొత్తం 34 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో తెలిపారు.

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందేబి ఆర్జేసి కృష్ణ





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
బీసీ కులస్తులకు పాలకులు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందే అని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు. మున్నూరు కాపు కులస్థుల సమావేశం శుక్ర వారం కృష్ణ నివాసంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూ రు కాపులు మిగతా బీసీ కులస్తులను కలుపుకొని 42 శాతం రిజర్వేషన్ సాధించేలా కృషి చేయాలన్నారు. మిగతా కులాల సహకారం తో ఖమ్మం కార్పొరేషన్ మేయర్ స్థానమే లక్ష్యం గా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారు. రాజకీయ పార్టీలు కూడా మున్నూరుకాపుల కు ఎన్నికల్లో సముచిత స్థానాలు కేటాయి ంచాలని, అప్పుడే ఆయా పార్టీల కు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. దీనిపై కార్యాచరణ రూపొందించేందుకు త్వరలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు కొత్తా సీతారాములు, మూలగుండ్ల శ్రీహరి, ఉప్పు మోహన్ రావు, చౌడవరపు వెంకటేశ్వర్లు, మెంతుల శ్రీశైలం, గీతా వెంకన్న, కనకం జనార్దన్, మాటేటి రామారావు కనకం భద్రయ్య, మాటేటి నాగేశ్వరరావు, యర్రా అప్పారావు తోట శేఖర్, కోయిల వీరభద్రం, బండి నవీన్ ,మాటేటి రవి, మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మామిల్లగూడెం శ్రీ చైతన్య పాఠశాలలో రాఖీ పండుగ వేడుకలు





**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**



ఖమ్మంశ్రీ చైతన్య మామిళ్లగూడెం పాఠశాలలో ప్రీ-ప్రైమరీ పిల్లలు రాఖీ పండుగను ఎంతో ఆనందంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో నిండి, రాఖీ పండుగ ప్రాముఖ్యతను తెలియజేసే కార్యక్ర మాలలో పాల్గొన్నారు. సోదర ప్రేమకు ప్రతీకగా భావించే ఈ పండుగలో చిన్నారులు తమ స్నేహి తులకు రాఖీలు కట్టారు. ఉపాధ్యా యు లు రాఖీ పండుగ వెనుక ఉన్న భావనను చిన్నారులకు వివరించి, సోదరభావం, స్నేహం వంటి విలువలను చిన్నతనం నుంచే అలవర్చు కోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లో సాంప్రదాయాలు, సంస్కృతి పట్ల గౌరవం పెరుగుతుందని డైరెక్టర్ శ్రీవిద్య తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లెం శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య ఏజీఎం చేతన్ ,ప్రిన్సిపల్ నీరజ ,ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి ,ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ గీత ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

**-రాష్ట్ర కమిటి సభ్యుడు గా మందడి నియామకం**
**-టీయుజేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీయుజేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండలం లోని నాచేపల్లి గ్రామానికి చెందిన మందడి వెంకటేశ్వరరావు ను రాష్ట్ర కమిటి సభ్యులుగా శుక్రవారం నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి నియామకపు పత్రాలను జిల్లా-అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడ మాట్లాడుతూ... ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం 250 గజాల స్థలం తో పాటు ఇంటి ని మంజూరు చేయాలని కోరారు. ఆరోగ్యకార్డులను అందించాలని కోరారు. రైలు,బస్సు పాసులను ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ప్రతీ ఉద్యమకారుడుకు పెన్షన్ను ఇవ్వాలని కోరారు. ఉద్యమకారులపై ఎన్నెన్నో ఉన్న కేసులను వచ్చి వేయాలంటే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తీగ రాములు,జి.నాగమణి,నాగేశ్వరరావు,కాకమాను మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాలలో వరలక్ష్మీ వ్రత శోభ

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**









శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రత వేడుకను నిర్వహించారు పాఠశాల ఉపాధ్యాయినులు వరలక్ష్మీ వ్రతమునకు సంబంధించిన ఏర్పాట్లు చేసి పాఠశాల విద్యార్థినులతో కలిసి వ్రతమును ఆచరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ పాల్గొని విద్యార్థినులను ఆశీర్వదించారు ప్రతి పండుగ ప్రతి ఉత్సవము త్రివేణి పాఠశాలలో నిర్వహిం ంచడం వెనక విద్యార్థినీ విద్యార్థులకు ఆయా పండుగల పట్ల అవగాహన కల్పిస్తూ వాటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడమే లక్ష్యమని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొని మాట్లాడుతూ స్త్రీల పండుగలో వరలక్ష్మీ వ్రతం అతి ముఖ్యమైనదని విద్య వినయం వివేకం ధనము ధాన్యము మొదలైన అష్ట లక్ష్మి అనుగ్రహము అందరికీ కలగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర రావు గారు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నదమ్ముల అనుబంధం కమనీయం రక్షాబంధనం

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**










ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో రక్షాబంధన ఉత్సవం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల తల్లి దండ్రులకు రక్షాబంధన్ తయారీ రాఖీ తయారీ పోటీని నిర్వహించారు గెల ుపొందిన తల్లిదండ్రులకు ప్రశంసా పత్రాన్ని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి చేతుల మీదుగా అందించడం జరి గింది. అనంతరం పాఠ శాలలో ఉన్న అన్నా చెల్లెలు అక్క తమ్ముడు ఆయన విద్యార్థిని విద్యార్థులు రాఖీలు కట్టుకుని మిఠాయిలు తిని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ ఉత్సవమని అన్నారు ఇంటి ఆడపడుచు ఆయన చెల్లెలికి అన్న సర్వదా రక్షగా ఉంటానని ప్రతిజ్ఞ చేయడం ఉండాలని కోరుకోవడమే ఈ రక్షాబంధన ఉత్సవమని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రక్షాబంధనం అనేది కుటుంబంలోని అక్క తమ్ముడు అన్నా చెల్లెలు వారి యొక్క అనుబంధాలు ప్రేమలకు గుర్తని అన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి .....

చింతకాని సూర్య మేజర్ న్యూస్.

ప్రజా ప్రభుత్వంలో పెద్దపెద్ద భూస్వాములకు ఇందిరమ్మ ఇందిరమ్మ ఇల్లు ఇస్తే మరి నిరుపేద అర్హులైన వారి పరిస్థితి ఏంటని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం మండల పరిధిలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలను వెంటనే రద్దు చేయాలని, కమిటీలు ఏర్పాటు చేయడం వల్ల మేము చెప్పిందే వేదమని గ్రామాలలో అరాచకాలు సృష్టిస్తూ తమ పార్టీ కండువా కప్పుకుంటేనే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామంటూ ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆయన మండిపడ్డారు. నిరుపేదలు వికలాంగులు వృద్ధులు అనేకమంది అర్హులైన నిరుపేదలు ఇంద్రమ్మ ఇల్లు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. అంతేకాదు ఇందిరమ్మ కమిటీలు ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని గ్రామాలలో 10 ఎకరాలు భూమున్న భూస్వామికి కూడా నాగులవంచ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ నాయకులకి ఉందని అలా ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇల్లు తీసుకునే వ్యక్తి కాంగ్రెస్ నాయకుడు అయి ఉండాలి తప్ప మిగతా రాజకీయాలకి అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంలో ప్రభుత్వం విఫలమైతుందని తెలిపారు. ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వం ప్రజా



ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందుతాయని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు విక్రమార్క గ్రామాలలో ఏం జరుగుతుందో తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామాలలో నాయకత్వం ఇందిరమ్మ కమిటీలు కలిసి అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేస్తుంటే కనీసం ఆరా తీయలేని నాయకులు చర్యలు తీసుకోలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి గ్రామాలలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని అర్హులైన నీరు పేదలకు ఇల్లు ఇవ్వాలని ఆయన తెలిపారు కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు దేశ బోయిన ఉపేందర్ గద్దం కోటేశ్వరరావు లింగం కోటేశ్వరరావు ఆలస్యం రవి తోటకూరి వెంకట నరసయ్య.

# ఎలక్ట్రిక్ షాక్ పై అవగాహన

**- కరెంట్ షాక్ రాకుండా నైలాన్ తాడునే వాడాలి.**

**- ఏ.డి.ఈ ప్రసాద్ బాబు.**

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

కరెంట్ షాక్ రాకుండా బట్టలు ఆరేసుకునేందుకు నైలాన్ తాడును మాత్రమే వాడాలని ట్రాన్స్ కో ఏ.డి.ఈ ప్రసాద్ బాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ పై గ్రామస్తులకు ఆయన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బట్టలు ఆరేసుకునేందుకు, ఇంకా ఏ పని నిమిత్తం అయినా నైలాన్ తాడును మాత్రమే వాడాలని, ఐరన్ వాడితే విద్యుత్ షాక్ వచ్చే ప్రమాదం ఉందని, దాని వలన ప్రాణాలు పోయే పరిస్థితి ఉంటుందని గ్రామస్తులందరికీ తెలియజేశారు. ఇండ్లలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఐరన్ తీగను వాడొద్దని సూచించారు. ఒక ఇంటిలో వారే స్వయంగా నైలాన్ తాడును తీసుకువెళ్లి బట్టలు ఆరేసుకునేందుకు ఇంట్లో కట్టి చూపించారు. నైలాన్ తాడు వలన ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదాలు జరగవని, కరెంటు షాక్ లపై అవగాహన కల్పించారు.



కరెంటు వైర్లు ఏమైనా డామేజ్ అయినా, తొందరపడి ముట్టుకోవద్దని, ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని, కరెంటు విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దు అని, మనం తీసుకునే జాగ్రత్తలతో ప్రాణాలను నిలబెట్టుకోవచ్చని తెలిపారు. ఆయన వెంట లైన్ ఇన్స్పెక్టర్ రామారావు, జూనియర్ లైన్ మెన్ చంద్రశేఖర్ గ్రామస్తులు ఉన్నారు.

# రెండవ రౌండ్ జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**- జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఒక ముఖ్యమైన ప్రజారోగ్య కార్యక్రమం.**

మధిర, సూర్య మేజర్ న్యూస్ :

ఈనెల ఆగస్టు 11న జరిగే 2వ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోఆరోగ్య,విద్య, ఐసీడీ యస్ ఎంపీడీఓ మండల అధికారుల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1-19 విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బెండజోల్ నులిపురుగుల నివారణ మందులు వేయనున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది పిల్లలు నులి పురుగుల ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్నారని ఇది వారి ఆరోగ్యం, విద్య పై ప్రభావితం చేస్తుందనినులి పురుగుల వ్యాప్తిని అరికట్టడానికి జాతీయ నులిపు



రుగుల నివారణ దినోత్సవం ఒక ముఖ్యమైన ప్రజారోగ్య కార్యక్రమని, ఈ ప్రచారం యువతరానికి ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్ధారిస్తుం దన్నారు.జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని అన్ని రాష్ట్రాల ు/కేంద్రపాలిత ప్రాంతాలలో 2 రౌండ్లలో నిర్వహిస్తారు - మొదటి రౌండ్ ఫిబ్రవరి 10న, రెండవ రౌండ్ ప్రతి సంవత్సరం ఆగస్టు 10న నిర్వహిస్తారు.1-19 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రీస్కూల్ మరియు పాఠశాల వయస్సు గల పిల్లలందరికీ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల వేదిక ద్వారా అందించి నులిపురుగులను తొలగించడం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ బి వెంకటేశ్వర్లు, డా పృథ్వి, సిడిపిఓ బాల త్రిపుర సుందరి దేవి, యంఈఓ వై ప్రభాకర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆర్ఎస్ బ్రదర్స్ 1300 క్లబ్బులకు చీరే సారె పంపిణీ

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ ఆదేశాల ప్రకారం నేలకొండపల్లిలో ఆల్ క్లబ్స్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాజేశ్వరపురం గ్రామంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయమునకు వెళ్లి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రత్యేకమైన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా వి 106 ఏ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు దంపతులు విశిష్ట అతిథులుగా ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు దంపతులు,తెల్లాకుల అశోక్,కొత్త రమేష్, ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. జిల్లా ఆఫీసర్స్ రేగూరి వాసవి తెల్లాకుల జయశ్రీ అత్తులూరి నాగలక్ష్మి తదితరులతో పాటు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్,వాసవి భవన అధ్యక్షులు మాటూరి సుబ్రహ్మణ్యం,వాసవి క్లబ్ అధ్యక్షులు డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు, మేళ్లచెరువు సర్వేశ్వరరావు,బోనగిరి రామసేసయ్య,కొత్త క్రాంతి కిరణ్,కొత్త నవ్య,కొత్త శారద,క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికై నిరంతర సేవలందిస్తున్నాం

**-సీనియర్ సిటిజన్లకు గుర్తింపు కార్డుల అందచేత.**



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

విశ్రాంత ఉద్యోగుల సం క్షేమం కొరకు నిరంతర సేవ లు అందిస్తూ ప్రభుత్వ పరంగా రావలసిన బకాయిల కొరకు దశల వారీగా ఉద్యమాలు నిర్వర్తిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు వనమారెడ్డి చెంచిరెడ్డి, సత్తుపల్లి యూనిట్ ప్రధాన కార్యదర్శి బద్రుద్దీన్ అన్నారు.శుక్రవారం సత్తుపల్లి లోని కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగులకు జిల్లా సంక్షేమశాఖ గుర్తింపు కార్డులను 175 మందికి ఉచితంగా సంఘ పక్షాన అందచేసారు.అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన వారికి బకాయిలను సకాలంలో చెల్లించడలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. ఉద్యోగ జేఏసికి ప్రభుత్వం హామీ ఇచ్చిన తేదీ ఆగష్టు15 వరకు వేచి చూసి ఆతరువాత ఉద్యమ కార్యాచరణను నిర్ణయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెంచిరెడ్డి, బద్రుద్దీన్ లతోపాటు జిల్లా,మండల యూనిట్ నాయకులు ఏయస్.ప్రకాశరావు, అద్దంకి వెంకటరత్నం,డి.కృష్ణయ్య, సాంబశివరెడ్డి,వి.వెంకటరత్నం,మల్లికార్జున రావు,జి.కృష్ణయ్య,బూరుగు దాసు ,మధుసూదన రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఠాక్రే ని కలిసిన తుమ్మల

సూర్య ప్రతినిధి ఖమ్మం



శుక్రవారం హైదరాబాద్ కు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మాజీ ఇన్ చార్జి మాణిక్‌రావు ఠాక్రే ని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగం, పార్టీ వ్యవహారాలు ఇతర ప్రస్తుత రాజకీయ పరిణామాలపై స్నేహపూర్వకంగా చర్చలు జరిపారు

# ధర్మస్థలి ఘటనలపై న్యాయ విచారణ జరిపించాలి

**–కారకులను కఠినంగా శిక్షించాలి**

**–ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



కర్ణాటక రాష్ట్రంలోని ధర్మస్థలిలో జరిగిన అమానవీయ ఘటనలు, హత్యలపై కేంద్ర దర్యాప్తు సంస్థతో –విచారణ జరిపించాలని ఎన్ఎస్ ఐడబ్ల్యూ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు –డిమాండ్ చేశారు. మతం మాటున మారణ హెూమం జరుగుతుందని ధర్మస్థలి హత్యలపై సమగ్ర విచారణ జరిపించాలని –డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పోటు కళావతి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ ధర్మస్థలిలో అనేక మంది అమాయకుల ప్రాణాలను, మానాలను బలిగొన్నారని వారు ఆరోపించారు. మతం పేరుతో సుదీర్ఘ కాలం పాటు హత్యలు జరిగాయని ఇందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో మతం పేరుతో ప్రజల మధ్య విభజన తీసుకు రావడమే కాకుండా మతాన్ని అడ్డుపెట్టుకుని ఆగడాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. దీని వెనక ఉన్న ఏ స్థాయిలో ఉన్న వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి, –నాయకులు సిహెచ్ సీతామహాలక్ష్మి, ఏఐవైఎఫ్ నాయకులు నానబాల రామకృష్ణ, మద్దోజు శ్రవణ్, ఎఐఎస్ఎఫ్ నాయకులు ఇటికాల రామకృష్ణ, ఏఐటియుసి నాయకులు లక్ష్మి నారాయణ, ఐద్వా బాధ్యులు బండి పద్మ, మెరుగు రమణ, మాచర్ల లక్ష్మి, పివోడబ్ల్యూ బాధ్యులు గోకినేపల్లి లలిత, బి. ఝాన్సీ, పి. లక్ష్మి, పిడిఎస్యు నాయకులు వెంకటేష్, యశ్వంత్, డివైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, నాయకులు చింతల రమేష్, సుభాష్ రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర రాస్తారోకో

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**




ముచ్చర్ల క్రాస్ రోడ్డు నుండి ఏన్కూరు వరకు దెబ్బతిన్న రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేసి వేయాలని.సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. దెబ్బతిన్న రహదారులు మరమ్మతులు చేయాలని సిపిఎం కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో లాలియతండా నుండి కెప్టెన్ బంజర క్రాస్ రోడ్డు వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈపాదయాత్రలో గుంటల వద్ద రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి నున్నా.నాగేశ్వరరావు మాట్లాడుతూ ముచ్చర్ల క్రాస్ రోడ్డు నుండి ఏన్కూర్ వరకు రోడ్డు గుంటలు ఏర్పడి సుమారు ఐదు సంవత్సరాలు అయింది.ఈగుంటలలో ప్రయాణిస్తున్న అనేక మంది ప్రమాదానికి గురయినారు.కొంతమంది మృతిచెందారు. అయిన సంభంధిత అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడంలేదు.ఈప్రాంతంలో ఇల్లందు, వైరా రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కళ్ళున్న కబోదుల్లాగా ప్రయాణాలు చేస్తున్నారు. ప్రజల ఓట్లు ప్రజాప్రతినిధులకు కావాలి ప్రజల సమస్యలు పట్టవా అన్నారు. ప్రజలకోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నోసార్లు రహదారులు మరమ్మతులు చేయాలని ధర్నా లు చేసి ఎమ్మెల్యే లకు,అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన సమస్యను ట్టించుకోవడం లేదన్నారు.ప్రస్తుతం పాదయాత్ర, రాస్తారోకో చేశాము సమస్య పరిష్కారం కాని యెడల మండల వ్యాప్తంగా జన సమీకరణ చేసి అమరణ నిరహాణ దీక్ష చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బొంతు.రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి. కృష్ణ, కొండబోయిన. నాగేశ్వరరావు తాళ్ళపల్లి. కృష్ణ,సుంకర.సుధాకర్ సిపిఎం మండల కార్యదర్శి అంబటి.శ్రీనివాసరెడ్డి,కారేపల్లి మండల కార్యదర్శి నరేందర్, సిపిఎం సీనియర్ నాయకులు వింజం. నాగభూషణం, బాదావత్. శ్రీను, సిపిఎం అడపా.ఉపెందర్, కిన్నెర. రామచంద్రయ్య, వైరా నియోజకవర్గ నాయకులు వజ్జారామారావు, సకినాల.శ్రీనివాస్, రాంబాబు, వీరస్వామీ, రామా,రవి పాల్గొన్నారు.

# ప్రతిపక్ష హెూదా నాయకుడిగా కెసిఆర్ పనికిరాడు ! మందకృష్ణ మాదిగ

**– వికలాంగులు, వృద్ధులు, వితంతువుల, ఓట్లు కావాలి కానీ, వారి కష్టాలు ఎవరికీ పట్టవు మందకృష్ణ మాదిగ !**

**– రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెన్షన్ దారులను మోసం చేస్తున్నాడు !, –సభ వేదికలో మందకృష్ణ మాదిగకు రాఖీ కట్టిన మహిళలు**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**




కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెన్షన్లను పెంచకుండా ప్రజలను మోసం చేస్తున్న, ప్రతిపక్ష హెూదాలో ఉన్న కెసిఆర్ ప్రశ్నించకపోవడంతో ఆయన ప్రతిపక్ష నాయకుడిగా పనికిరాడు అని, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మండిపడ్డారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హల్ లో, శుక్రవారం వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల మహాగర్జన సన్నాహక సమావేశానికి మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడు తూ..రేవంత్ రెడ్డి 20 నెలల ప్రభుత్వ పాలనపై నేను విశ్లేషించడానికి సిద్ధంగా లేను అన్నారు. కానీ వికలాంగులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులు దాదాపు 50 లక్షల మంది పెన్షన్లు పెంచకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తున్నదని మందకృష్ణ మాదిగ ఆరోపించారు.పెన్షన్ దారులను మోసగిస్తున్న ప్రభుత్వాన్ని నిలదీసి, ప్రశ్నించాల్సిన, ప్రతిపక్ష హెూదా గల నాయకుడు, అసెంబ్లీలో , బయట, కానీ కేసీఆర్ నిర్లక్ష్యం వహించడంతో ఆయన ఆ హెూదాకు పనికిరాడు అని మందకృష్ణ మాదిగ అన్నారు.వికలాంగులకు ? 6 వేలు, వృద్ధులు, వితంతువుల తోపాటు, చేయూత పెన్షన్ దారులకు ? 4 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ పెన్షన్ల సాధన కోసం అక్టోబర్ 3న హైదరాబాద్ లో జరిగే మహాగర్జన సదస్సుకు పెన్షన్ దారులు పెద్దసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 3న లోపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెన్షన్లు పెంపు చేయాలని, లేనిపక్షంలో ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకునేందుకే హైదరా బాద్ లో మహాగర్జన తలపెట్టమని అన్నారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జాతీయ నాయకురాలు భవాని చౌదరి, ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కందగట్ల విజయ మాదిగ, విహెచ్పిహెచ్ జిల్లా అధ్యక్షులు జీవరత్నం, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి పగిడి కత్తుల. ఇదయ మాదిగ, విహెచ్పిహెచ్ కూసుమంచి మండల అధ్యక్షులు మల్లికార్జున్, విహెచ్పిహెచ్ మహిళా అధ్యక్షురాలు అజ్మీర భారతి, విహెచ్పిహెచ్ రాష్ట్ర నాయకులు సీతారాములు, విహెచ్పిహెచ్ జిల్లా అధికార ప్రతినిధి నాగరాజు, పిహెచ్పిహెచ్ రాష్ట్ర నాయకులు పుల్లమ్మ, ఎమ్మార్పీఎస్ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు గోవింద సురేష్ మాదిగ, కూసుమంచి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పులిపాటి వెంకన్న, నేలకొండపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వెంకన్న, ఖమ్మం రూరల్ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు సిరిపురపు బొందయ్య, నాలుగు మండలాల ఇన్చార్జులు, ఎస్ డి సైదాబీ ఏనుగంటి శైలజ, ఐతరాజు లక్ష్మి, బాలయ్య నాలుగు మండలాల నుండి మండలాల నుండి భారీగా తరలివచ్చిన వృద్ధులు వితంతువులు,వికలాంగులు, ఒంటరి మహిళలు, పించన్ దారులు పాల్గొన్నారు.

# కత్తి పోటులో గాయపడిన సుదర్శన్‌కి దయాకర్ రెడ్డి పరామర్శ

**ఏదులాపురం : సూర్య మేజర్ న్యూస్**



సాయిగణేష్ నగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ యువకుడు మెడికంటి రాజవర్ధన్ రెడ్డి అలియాస్ అర్జున్ రెడ్డి మద్యం మత్తులో గురువారం రాత్రి ఆ కాలనీ సెక్రటరీ మెరుగు భాస్కర్‌తో అకారణంగా వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో ఆ గొడవను ఆపాలని ప్రయత్నించిన సుదర్శన్‌పై రాజవర్ధన్ రెడ్డి కత్తితో పొట్టపై, వీపుపై దాడి చేసి గాయపరిచాడు. దీంతో సుదర్శన్‌కు తీవ్ర రక్తస్రావం జరిగింది. గాయపడిన సుదర్శన్‌ను శుక్రవారం ఉదయం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఆసుపత్రిలో పరామర్శించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకునేలా పోలీసులతో మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు.

# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**



కలెక్టరేట్ ఆవరణలోని ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసి, గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, గోడౌన్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని ఆర్.అండ్ బి. అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా, గోడలలో నీరు ఇంకకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సీసీ కెమెరాల పని తీరును పరిశీ లించి తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీలో ఖచ్చితంగా సమయ పాలన పాటిం చాలని, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశి ంచారు.జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఏం. ఏ. రాజు, డిటి అన్సారీ, ఆర్ అండ్ బి ఏఈఈ లలిత, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా సెంట్రల్ బ్యాంక్ 144వ ఆవిర్భావ దినోత్సవం

**– ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల సెంట్రల్ బ్యాంకులో 144వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీనికి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యి, ఏర్పాటుచేసిన బ్యాంక్ ఫౌండర్ సొరాబ్జీ పోచ్‌ఖానావాలా చిత్రపటానికి పూలమాలలు వేశారు. అలాగే బ్యాంక్ ఉద్యోగులు , సిబ్బంది కొబ్బరికాయలు కొట్టి పూలమాలవేసి చిత్రపటానికి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ స్వాతి, అసిస్టెంట్ మేనేజర్లు శ్రీమాన్ , అభిషేక్ ,క్యాషియర్ సోనీ ,క్లర్క్ నిర్మల ,బ్యాంక్ సిబ్బంది ఆనంద్ ,వంశీ ,సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్ , 28వ డివిజన్ సిపిఐ కార్యదర్శి లగ్సెట్టి రమేష్, 29వ డివిజన్ ఏఐవైఎఫ్ కార్యదర్శి మిర్యాల నరుణ్ తేజ్, సిపిఐ నాయకులు కొనకటి అశోక్ రెడ్డి ,రంజిత్ కుమార్, వంశీ ,బబుతారం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అయిత ఇంట ఘనంగా వరలక్ష్మి వ్రతం..

కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-
పట్టణపరిధిలోని ప్రముఖ వ్యాపార వేత్త అయిత ప్రకాష్ ఇంట శ్రావణమాసం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా మహాలక్ష్మి అమ్మవారికి, తులసి మాతకు విశిష్ట పూజలు నిర్వహించారు.విశిష్ట పూజల అనంతరం స్థానిక మహిళా ముత్తైదువులకు ఆకు,వక్క, పసుపు ,కుంకుమ, గాజులు పండ్లు పూలతో వాయనాలు ఇచ్చారు. అనంతరం పండుగ విశిష్టతను గురించి వివరిస్తూ శ్రావణమాసంలో శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున హిందువులు వరలక్ష్మీ వ్రతం జరుపుకుంటారని తెలిపారు. ఈ వ్రతాన్ని ఆచరిస్తే స్త్రీ మూర్తికి అష్టలక్ష్ముల అనుగ్రహంతో సంపద, శ్రేయస్సు, శక్తి, భూమి, జ్ఞానం, ప్రేమ, కీర్తి, శాంతి, లభిస్తూ ప్రతీ స్త్రీ మూర్తికి తన భర్తకు అదృష్టం, సిరిసంపదలు, ధీర్ఘాయువు లభిస్తుందని ప్రతి హిందూ స్త్రీ ఈ వరలక్ష్మీవ్రతం జరుపుకుంటారని వివరించారు. ఈ పూజా కార్యక్రమంలో



కోనేరు పద్మ, కోనేరు దివ్య, తాటిపల్లి రాజేశ్వరి, పల్లపోతు కవితాలక్ష్మీ, అత్తులూరి పార్వతికుమారి, గునిపాటి గిరిజ, బోగా పద్మావతి, బొడ్డ శిల్ప, కంభంపాటి విజయ, కంభంపాటి కౌస్తుభామణి తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

# జూడోలో గురుకుల పాఠశాల విద్యార్థుల సత్తా...

-విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ టి బాలరాజు..





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-
వరంగల్లో జరిగిన రాష్ట్రస్థాయి తెలంగాణ జూడో అసోసియేషన్ అథారిటీ నిర్వహించిన క్యాడెట్ - సబ్ జూనియర్ పోటీలలో అన్నపురెడ్డిపల్లి తెల ంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాల, విద ్యార్థులు సత్త చాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ టి బాల రాజు శుక్రవారం విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి తెలంగాణ జూడో సబ్ జూనియర్ పోటీలలో గురుకులంలో పదో తం గతి చదువుతున్న బి ప్రశాంత్ గోల్డ్ మెడల సాధించి ఉత్తమ క్రీడాకా రుడిగా ఎంపికైన ప్రతాపరుద్ర అవార్డు అందుకున్నారు. తెలంగాణ జూడో ప్రెసిడెంట్ కైలాస్ యాదవ్ చేతుల మీదుగా క్యాష్ అవార్డు రూ 1100 లు అందజేశారు.గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు లక్నోలో జ రిగే పోటీల పాల్గొంటారని తెలిపారు.ఎనిమిదో తరగతి చదివే విద్యార్థులు చల్లా రిషి, చల్లా రుత్విక్ లు సిల్వర్ మెడల్ సాధించి అప్రిషియేషన్ సర్టిఫికెట్లు అందుకున్నారు.రాష్ట్ర స్థాయిలో గురుకులం పేరు నిలబెట్టిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుల ఏకగ్రీవం

- సభ్యులుగా కే . రామ్ నారాయణ, నలజాల వెంకటరావు
-జెడ్పిలో కన్నుల పండువగా నామినేషన్లు, ఎన్నికల పర్వం



ఖమ్మం (సూర్య బ్యూరో):
ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక శుక్రవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఏకగ్రీవంగా జరిగింది. కన్నుల పండువగా జరిగిన ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జె (ఐ జె యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ గారు, యూనియన్ సీనియర్ నాయకులు, ఆంధ్రజ్యోతి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో చీఫ్ నలజాల వెంకట్రావు గారు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో శుక్రవారం జరిగిన నామినేషన్ల కార్యక్రమంలో జిల్లా నుండి రెండు నామినేషన్లు దాఖలు కావడంతో ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఐజేయు నూతన సభ్యులను జెడ్పీ మీటింగ్ హాల్లో జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో సంఘ నాయకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్య లో పాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ గారు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, సంఘాన్ని బలోపేతం చేయడం కోసం మరింతగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఐజేయు నూతన సభ్యులు నలజాల వెంకటరావు మాట్లాడుతూ జాతీయ కౌన్సిల్లో తనకు అవకాశం కలిగించడం పట్ల జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘ నిర్మాణం కోసం, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం



జాతీయస్థాయిలో తన వాని వినిపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మైస పాపారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి జనత శివ, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల భూపాల్, పసునూరి మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు, ఖమ్మం జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఖమ్మం సిటీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాసరావు, నంచర్ల జనార్ధన చారి , కోశాధికారి ఏలూరి వేణుగోపాలరావు, వేదగిరి శ్రీనివాసరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నామ పురుషోత్తం, శీలం శ్రీనివాస్, కోశాధికారి కళ్యాణ్, జిల్లా ఉపాధ్యక్షులు మోటపోతుల బాబూరావు, డిడి రమేష్, రాజారావు, జిల్లా జాయింట్ సెక్రటరీ పసుపులేటి సత్యనారాయణ, జిల్లా నాయకులు ఆలస్యం అప్పారావు, చెరుకూరి గోపాలరావు, మేడి రమేష్, డెస్క్ జర్నలిస్టు నాయకులు పోటు శ్రీనివాస్, గోసుల నాగేశ్వరరావు, సాక్షి రామారావు, ఉపేందర్, సుమన్ టీవీ ఉమ్మడి జిల్లా బ్యూరో రామకృష్ణ, ఖమ్మం టీవీ శ్రీనివాస్, ఆంధ్రజ్యోతి నాగేశ్వరరావు, కుమార్, ఫోటో జర్నలిస్టు రవి తదితరులు పాల్గొన్నారు. ఐజేయు నూతన సభ్యులను శాలువాలతో సత్కరించి బొకేలతో అభినందనలు తెలిపారు.

# రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన జననేత మడత వెంకట్ గౌడ్



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-
రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఇల్లందు పట్టణ, నియోజకవర్గ ప్రజలకు ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియ జేశారు. రక్షాబంధన్ పండుగ సోదర, సోదరీమణుల ఆప్యాయతకు ప్రతీకగా నిలుస్తుందని ప్రేమానురాగాల మధ్య ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. రక్షాబంధన్ భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని, ఆడబిడ్డలు జీవితాంతం తమ తోబుట్టువులు తమకు అండగా ఉంటూ అనురాగంతో జరుపుకునే గొప్ప పండుగ రక్షాబంధన్ అని ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, జననేత మడత వెంకట్ గౌడ్ పేర్కొన్నారు.

# జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్లకు రాఖీలు కట్టిన మహిళా న్యాయవాదులు



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-
రక్షాబంధన్ పర్వదినం పురస్క రించుకొని కొత్తగూడెం బార్ అసోసియేషన్ మహిళా న్యాయ వాదులు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట లకు శుక్రవారం సోదరభావంతో రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జనపరెడ్డి గోపికృష్ణ న్యాయవాది, జూనియర్ మహిళ న్యాయవాదులు ఆర్తి మక్కడ్, నకరికంటి ఉమా, యాస మౌనిక, అరుణ లత, అలేఖ్య తదితరుల న్యాయవాదులు పాల్గొని రాఖీ కట్టడం జరిగింది. ఈ సందర్భంలో అధికారులు సోదరీమణులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత పూజలు....

- ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న ఆలయాలు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-
శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారం ఎంతో విశిష్టత ఉండటంతో హిందూ సంప్రదాయం ప్రకారం శ్రీ వరలక్ష్మి అమ్మవారికి మహిళలు చిన్నారులు ప్రత్యేక పూజలు, వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. శ్రావణ శుక్రవారాని పురస్కరించుకొని మండల కేంద్రంలో హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి,శ్రీ కంచు పెద్దమ్మ తల్లి ఆలయాల్లో ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఆలయాలకు మహిళ అధిక సంఖ్యలో విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చే యడంతో ఆలయ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మికశోభ ను సంతరించుకుంది.

# ఆగస్టు 9 ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి

## -తెలంగాణ గిరిజన సంఘం విజ్ఞప్తి

వైరా సూర్య మేజర్ న్యూస్:ు

ఐక్యరాజ్యసమితి పిలుపులో భాగంగా ఆగస్టు 9 న గిరిజన తెగలు తమ హక్కుల కోసం ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని జరుపుకోవాలని పిలుపునిచ్చింది. అందులో భాగంగా తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర , జిల్లాలోని తండాలు, మండల కేంద్రాల్లో ఆగస్టు 9 నుండి 13 వరకు జరుగుతున్న జెండా ఆవిష్కరణలు, ప్రదర్శనల్లో గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ (%ఘ్ఖుతీఎ%) జాతీయ కమిటీ సభ్యులు, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా గిరిజన తెగల ఉనికి ప్రమాదంలో పడుతోందని, వారికి ఉన్న హక్కులు క్రమంగా కోల్పోతూ కోట్లాదిమంది నిరాశ్రయులుగా మారుతున్న తరుణంలో గిరిజన హక్కులను కాపాడుకునేందుకు ప్రభుత్వాలు, గిరిజన హక్కుల సంఘాలు పూనుకోవాలని 1994 లో ఐక్యరాజ్యసమితి తీర్మానించింది. ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల గిరిజన తెగలు ప్రపంచ హక్కుల దినంగా జరుపుకోవాలని పిలుపునిచ్చింది ,తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్న కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం లేదని తెలిపారు. రాజ్యాంగంలోని గిరిజన హక్కులను కాపాడుకుందాం,అడవులు, భూముల నుండి గిరిజనులను గెంటివేయడాన్ని ఆపాలి,గిరిజనులకు ఇచ్చిన హామీల అమలుకై పోరాడుదాం అనే నినాదాలతో ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవాన్ని జరుపుతున్నట్లు తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలను గతంలో ఎన్నడులేని విధంగా కాలరాసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టపెట్టేందుకు గిరిజన హక్కులను కాలరాస్తూ నూతన అటవీ సంరక్షణ చట్టం 2023ను ఆమోదించిందన్నారు. దీనివలన దేశంలో కోట్లాదిమంది గిరిజనులు అడవుల నుండి గెంటి వేయబడి నిరాశ్రయులుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర మతాల ప్రభావం వలనా తరతరాలుగా గిరిజను కాపాడుకుంటూ వస్తున్న సంస్కృతి,భాష,ప్రకృతి ఆరాధనా వంటి ఆచారాలు కనుమరుగవుతున్నాయని అన్నారు. గిరిజన




తెగల ఉనికిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం 2027లో చేపట్టబోయే జనాభా లెక్కల మతం కాలంలో షెడ్యూల్ ట్రైబ్ విశ్వాసాలు లేక ప్రకృతి ఆరాధికులు అనే ప్రత్యేక కాలాన్ని పొందుపరచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గిరిజనులకు ఇచ్చిన 16 రకాల వాగ్దానాలను తక్షణం అమలు చేసేందుకు తక్షణం కార్యాచరణ ప్రకటించాలన్నారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఒక్కటి కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు, సామాజిక న్యాయాన్ని అమలు చేస్తున్నామని గొప్పలు చెపుతున్న ప్రభుత్వం ఇప్పటివరకు గిరిజన శాఖకు గిరిజన మంత్రిని నియమించలేదని విమర్శించారు.

తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మంలో గిరిజనుల అభివృద్ధికి, సంక్షేమం, విద్యా, వైద్యం, ఉపాధి ,అవకాశాలు కల్పించడానికి ఐటీడీఏను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై రాబోయే కాలంలో అన్ని గిరిజన తెగల ప్రజలు కొమరం భీమ్, సేవలాల్ మహారాజ్, థాను నాయక్ స్ఫూర్తితో ఐక్యంగా పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# ఇంజనీరింగ్ విద్యార్థికి ఆర్థిక సాయం



వైరా సూర్య మేజర్ న్యూస్:-

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీటెక్ రెండో సంవత్సరం హైదరాబాద్ హిందూ కాలేజీలో డేటా సైన్స్ చదువుతున్న ఏన్కూర్ కు చెందిన నిరుపేద విద్యార్థి కారుమంచి వినయ్ కు రూ 10.000 లను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ చేతుల మీదుగా శుక్రవారం గుట్టబడి స్కూల్ నందు లయన్స్ సభ్యుల మధ్య అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావు ఎల్ సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి మండలంలో ఘనంగా శ్రావణ శుక్రవారం మహాలక్ష్మి వ్రతాలు..

## -మహిళా మణులు శ్రావణ శుక్రవారం ప్రతి ఇంట వరలక్ష్మి వ్రతాన్ని చేసుకుంటున్నారు..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి (కారేపల్లి ఆగష్టు 8)శ్రావణ శుక్రవారం సందర్భంగా కారేపల్లిలో మహాలక్ష్మి వ్రత పూజలు నిర్వహించారు. శ్రావణమాసం మూడో శుక్రవారం శుభప్రదమనే నమ్మకంతో మహిళలు ఆలయాలతో పాటు, ఇళ్లలోనే శ్రావణమాస ప్రత్యేక పూజలు, వ్రతాలు చేసుకున్నారు. తెల్లవారు జామునుండే అలయాలు, ఇండ్లలో సందడి నెలకొంది. రద్దీగా రాఖీదుకాణాలు రాఖీ పండుగతో కారేపల్లిలో రాఖీ దుకాణాలు రద్దీగా మారాయి. బస్టాండ్ సెంటర్‌లో దుకాణాదారులు తమ షాపు ముందు రాఖీల అమ్మకాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోని రకరకాల రాఖీలను అమ్మకాలకు పెట్టారు. ఆడబిడ్డలు తమ సోదరులకురాఖీలు కట్టటానికి ముందస్తుగా రాఖీలను కొనుగోలు చేస్తుండటంతో రాఖీ, స్వీటు దుకాణాలు సందడిగా మారాయి.

# మాటు వేసి యువకుడిపై కత్తులతో దాడి....

## -12 మందిపై అత్యాయత్నం కేసు నమోదు చేసిన.

## -చింతకాని ఎస్సై షేక్. నాగుల్ మీరా....



చింతకాని సూర్య మేజర్ న్యూస్:

గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన దళితులకు మూడు ఎకరాల భూమి అనే పథకం దళిత కుటుంబాలలో చిచ్చు పెట్టింది. రామకృష్ణ అనే యువకుడు పై కత్తులతో దాడి చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితులకు మూడు ఎకరాలు భూమి పథకం కింద మండల కేంద్రంలో సుమారు 60 దళిత కుటుంబాలు ఎంపిక చేయబడినారు. వీరికి పంచడానికి సరిపడా భూమి దొరకపోవడంతో 24 ఎకరాలు మాత్రమే చింతకాని గ్రామంలో ఒక రైతు దగ్గర నుండి కొనుగోలు చేయడం జరిగింది. ఈ 24 ఎకరాలు 60 మంది లబ్ధిదారులకు డ్రా పద్ధతిలో పంచడం జరిగింది డ్రా తీసే పద్ధతిలో ఎవరి పేరైతే వస్తదో వారి పేరు మీద మాత్రమే పట్టాదారు పాస్ పుస్తకాలు రెవిన్యూ రికార్డులు పేరు నమోదు అయితదని అధికారులు తెలిపారు. దీనికి 60 మంది లబ్ధిదారులు ఒప్పుకొని డ్రా పద్ధతికి అంగీకరించారు. ఇందులో ఎనిమిది మంది లబ్ధిదారులకు తమ పేర్లు ఎంపిక అవడం వారి పేర్లు మీద పట్టాదారు పాసుబుక్ మంజూరు కావడం జరిగింది. 60 మంది ఒప్పందం ప్రకారం ఎవరు పేరు వచ్చిన ఆ 24 ఎకరాల భూమిని అందరం సమానంగా పంచుకుందామని ఒప్పందం కుదుర్చుకొని ఒక అగ్రిమెంట్ కూడా రాసుకున్నారు. అగ్రిమెంట్ రాసుకున్న తర్వాత కూడా గ్రామాలలో వారి మధ్య పొత్తులు కుదరకపోవడం మాకు వచ్చిన మూడు ఎకరాల భూమి మీకెందుకు పెట్టాలి, ప్రభుత్వం మాకు ఇచ్చింది కదా అని చెప్పి ఒప్పందాన్ని తిరస్కరించారు. మిగిలిన లబ్ధిదారులు గత ప్రభుత్వంలో ఆర్డిఓ, కలెక్టర్, తాసిల్దారులను, కలిసి తమ గోడును తెలిపిన ప్రయోజనం లేకుండా పోయింది. అప్పటినుండి సుమారు ఆరేడు సంవత్సరాలు గడిచిపోయింది. మరలా ఇప్పుడు భూమి రాణి మిగతా లబ్ధిదారులు గత మూడు రోజుల నుండి తాసిల్దార్ కార్యాలయం ముందు నిరాహార దీక్షకు కూర్చున్నారు. ఎలా ఉండగా గురువారం రాత్రి పది గంటల సమయంలో చర్చి దగ్గరకు వెళ్లి తిరిగి వస్తున్న యువకుడిని దొర గడి సమీపంలో 12 మంది గోడ చాటున మాట వేసి రామకృష్ణ అనే యువకుడు పై కత్తులతో దాడికి దిగారు రామకృష్ణ పోలీసులకు ఇచ్చిన ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం కత్తితో పొడవగానే వారిని త్రోసివేసి రక్త కారుతుండగానే గడి పక్కన ఉన్న ఆడప.ల్లచ్చయ్య అనే వ్యక్తి ఇంట్లో జొరబడి దాక్కున్నానని తెలిపాడు, సమాచారం తెలుసుకున్న చింతకాని ఎస్సై షేక్ నాగుల మీరా గాయపడిన నారపోగు రామకృష్ణను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి 12 మంది పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ సిబ్బందితో దళితవాడలో 144 సెక్షన్ అమలు చేసినట్టు తెలిపారు.

# శ్రావణ మాసపు వనమహోత్సవానికి ఏర్పాట్లు

## - ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ ..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

కారేపల్లి: సింగరేణి మండలంలో శ్రావణమాసపు వనమహోత్సవానికి ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. శుక్రవారం గేటుకారేపల్లి గ్రామం ంచాయతీ పరిధిలోని ఆర్ అండ్ బీ రోడ్డు ఇరువైపు తుప్పలను తొలగించి మొక్కలు నాటటానికి గుంతలు తవ్వే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్బంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. శ్రావణ మాసపు శుక్రవారం వనమ హోత్సవంలో ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ రోడ్లు ప్రభుత్వ,కార్యాలయాలు,పాఠశాలలో మొక్క నాటటానికి ప్రణాళిక సిద్దం చేసినట్లు తెలిపారు. నాటిన మొక్కలు రక్షణకు ఏర్పాట్లు చేయటం జరుగుతుందన్నారు. ఈ వనమహోత్సవంలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కోటేశ్వరావు, కార్యదర్శి పార్వతి, టీఏ వెంకటేశ్వర్లు, పాల్గన్నారు.

# కుర్చీ ధ్యాసే తప్ప ప్రజల బాధలు పట్టవా..!

– కాంగ్రెస్ మాయమాటలతో గారడి చేస్తుంది
–ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి
– స్థానిక సంస్థల ఎన్నికల్లో మాదే విజయం
–మీడియా సమావేశంలో బి.జే.పి జాతీయ నాయకులు, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల కో ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మాయమాటలతో ముంచి, పాలనను గాలికొదిలేసిందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ నాయకులు, కర్ణాటక-తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్‌ఛార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, ప్రపంచంలోని అగ్ర ఆర్థిక శక్తుల్లో నాలుగో స్థానానికి చేరిందని చెప్పారు. ఇది రాజకీయ నాయకత్వ సమర్థతకు నిదర్శనమన్నారు. "మోదీ ప్రజల మధ్యకు వచ్చి సేవకుడిగా ఉంటారు, కానీ మన రాష్ట్ర నాయకులకు అధికారమే పరమావధి. వాళ్లకు 'కుర్చీ ఫస్ట్, ప్రజలు నెక్స్ట్, దేశం లాస్ట్.' మాకు మాత్రం 'దేశమే మొదటి ఆదేశం'," అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సుధాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల రుణమాఫీ ఇప్పటికీ రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని ఆయన అన్నారు. విద్యార్థుల హాస్టళ్ళు విద్యార్థుల హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం లేకపోవడం వల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే, ప్రభుత్వం మాత్రం తమ ఊహల్లో విహరిస్తోందని విమర్శించారు. రైతుల ఎరువుల కొరత, పారిశుద్ధ్య లోపాల వల్ల డెంగ్యూ లాంటి విషజ్వరాలు వ్యాపిస్తున్నాయని, ఖమ్మంలో వారం రోజుల్లోనే నాలుగు మరణాలు సంభవించాయని తెలిపారు. ఇది పాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రభుత్వం మోసం చేసిందని, కేంద్రం నిధులిస్తున్నా రాష్ట్రం అవినీతికి పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. "ఇళ్లు అనేది కేవలం కల కాదు, ప్రజల హక్కు. దాన్ని ఆలస్యం చేయడం పుణ్యం కాదు," అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మసిపూసి మారేడుకాయలు చేసి ప్రజలను మోసం చేస్తోందని, ప్రజల దుస్థితిపై పాలకులు కనీస అనుభూతి లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి అధికారం కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు, పార్టీ కార్యాలయానికి వచ్చిన పొంగులేటి సుధాకర్ రెడ్డిని జిల్లా అధ్యక్షులు సత్కరించారు. అనంతరం మహిళా నాయకులు ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు విద్యాసాగర్, గోంగూర వెంకటేశ్వరరావు, దొంగల సత్యనారాయణ, నున్న రవికుమార్, అల్లిక అంజయ్య, సన్నీ ఉదయ్ ప్రతాప్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):
రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు రాష్ట్రంలోని ప్రతి ఒక్క అక్కా, చెల్లెలికి హృదయపూర్వక రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రాఖీ పండుగ అనేది అన్నా-చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అని, కుటుంబ విలువలను గుర్తుచేసే పండుగ అని పేర్కొన్నారు. ఇవాళ ఉన్న సామాజిక పరిస్థితుల్లో పురుషులంతా మహిళల పట్ల మరింత గౌరవ భావనతో మెలగాలని సూచించారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, వారికి సమాన అవకాశాలు కల్పించాలన్నారు. మహిళలకు రాజకీయ, వ్యాపార వాణిజ్య అవకాశాల్లో స్థానం కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తన పరిపాలనలో మహిళలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి రాష్ట్ర స్థాయిలో మహిళల సంక్షేమం కోసం అనేక విప్లవాత్మక కార్యక్రమాలను ప్రారంభించారన్నారు. మహిళల ఆరోగ్య, ఆర్థిక, సామాజిక భద్రత కోసం అనేక పథకాలను అమలు చేశారని, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ వంటి పథకాలతో పేద కుటుంబాల యువతుల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందించారన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించి మహిళల కష్టాన్ని తగ్గించారని, అమ్మఒడి, కేసీఆర్ కిట్, ఆరోగ్యలక్ష్మి వంటి పథకాలతో గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని కాపాడారన్నారు. నిర్వహించి మహిళల సాంస్కృతిక విలువలను ప్రోత్సహించటంతో పాటు, మహిళల రక్షణకు షీ టీమ్స్, మహిళా భద్రత విభాగాలను ఏర్పాటు చేశారన్నారు. ఇదే సమయంలో, ఆసరా పెన్షన్ పథకం ద్వారా వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులు, బీడీ కార్మికులుగా పని చేసే మహిళలకు నెల నెలా పెన్షన్లు అందించారని పేర్కొన్నారు. ఇలా కేసీఆర్ నేతృత్వంలో నాడు అమలైన ఈ కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయిని ఈ సందర్భంగా గుర్తు చేసారు.

## ఒకరికొకరు రక్షా బంధన్

– అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షా బంధన్.
– నేడు రాఖీ పౌర్ణమి ,– కూసుమంచి మండలకేంద్రంలో రాఖీ అమ్మకాల సందడి..



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...
అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షా బంధన్. మండల కేంద్రంలో రాఖీ పండుగ సందడి ముందుగానే మొదలైంది. ఈనెల 9న శనివారం రాఖీ పౌర్ణమీ (రక్షా బంధన్) కావడంతో అన్ని చోట్ల రాఖీల అమ్మకాలు జోరందుకున్నాయి. కూసుమంచి మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లలో, నేలకొండపల్లి రోడ్, సూర్యాపేట రోడ్డు, స్టేట్ బ్యాంక్ రోడ్డ వద్ద, ప్రతి దుకాణం వద్ద రాఖీల కొనుగోళ్లతో వీధులన్నీ రద్దీగా మారాయి. జ్యూయలరీ షాపుల్లో వెండి, బంగారు రాఖీలు ప్రత్యేక ఆక ర్షణగా నిలిచాయి. అలాగే గిఫ్ట్ షాపులు, స్వీట్ దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. మారిన కాలానికి అనుగుణంగా కొత్త రకం రాఖీలు మార్కెట్ లోకి రావడంతో ధర కొంచెం ఎక్కువైనా కొనుగోలు చేసేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. దీంతో రాఖీల అమ్మకపు దారులతో, కొనుగోలు దారులతో సందడి నెలకొంది. పండుగ రోజు పుట్టిళ్లు సందడిగా మారన ంది. అక్కా చెల్లెళ్లు కట్టిన రాఖీలతో సోదరుల చేతులు వివిధ రంగులు, డిజైన్ల రాఖీలతో కళ కళలాడనున్నాయి. విద్యార్థుల్లో. యువతీ యువ కుల మధ్య సోదరభావం, నైతిక విలువలు పెరిగేందుకు రాఖీ పండుగ ఎంతో దోహదపడుతుంది. ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ పెరుగు తున్న నేపథ్యంలో కళాశాల యాజమాన్యాలు, విద్యార్థి సంఘాలు, ఈ పండుగను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఉంది.

**ఆన్లైన్ లో కానుకలు**

కాలం మారడంతో పాటు రక్షా బంధన్ తీరు మారింది. విద్య, ఉపాధి, ఇతరాత్ర కారణాలతో దూర ప్రాంతాల్లో ఉంటున్న సోదరులకు పోస్టు ద్వార రాఖీలను పంపితే, వాటిని కట్టుకు తోబుట్టువులకు కానుకలు సాంప్రయాదాన్ని పాటిస్తున్నారు. సామాజిక మాధ్యమాల ద్వార పర స్ప రం అభినందనలు తెలుపుకుంటూ ఆనందాన్ని పంచుకుంటు న్నారు. మారినా రాఖీ అనుబంధం, ఆప్యాయత మాత్రం చెక్కు చెదరలేదు.

**మహాలక్ష్మిగా భావించి..**

ఆడపడుచులను తమ ఇంటి మహాలక్ష్మిగా, పరాశక్తి ప్రతీకగా భావించే గొప్ప సంస్కృతి మనది. అక్కాచెల్లెళ్లకు అన్ని సమయాల్లో, కష్ట సుఖాల్లో అం డగా ఉంటామని భరోసా కల్పించేందకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడకలు జిల్లా వ్యాప్తంగా నిర్వ హించేందుకు అన్నివర్గాల వారు సిద్ధమయ్యారు.

## అనారోగ్యంతో మహిళ మృతి



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)
గత ఐదు రోజుల నుండి ఆరోగ్యంతో బాధపడుతూ తనికెళ్ళ గ్రామానికి చెందిన కూసుపూడి హరిత (34)గురువారం రాత్రి మృతి చెందింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన ప్రకారం హరిత తన భర్త ఇద్దరు గేదల పాలు పితుకొని పాల వ్యాపారం చేసేవారు. గత 5రోజుల క్రితం ఆమెకు సుస్తి చేయడంతో వెంటనే గ్రామీణ వైద్యున్ని సంప్రదించగ తన సూచనతో ఖమ్మం లో వైద్యం అందించారు. అయినప్పటికీ మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ కి వెళ్ళిన ఫలితం దక్కలేదు. గ్రామస్తులు, సిపిఐ సిపిఎం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాలలో పారిశుధ్యం పనులు సక్రమంగా చేయటం లేదని వర్షాకాల సీజన్లో డ్రెయినేజీ పనులు, రోడ్ల వెంట పిచి చెత్తను తొలిగించక దోమల ప్రభావం పెరుగుతుందని తద్వారా గ్రామ ప్రజలకు విషజ్వరాలు ప్రబల్తున్నాయని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గడల భాస్కర్, సిపిఎం పార్టీ నాయకులు, రజక సంఘం జిల్లా కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో ప్రజా పాలకులు లేక గ్రామాలు అస్తవ్యస్తంగా వున్నాయని గ్రామ అభివృద్ధి నీ పట్టించుకునే నాదుడే లేడన్నారు. గత సర్పంచులు పదవీకాలాన్ని ముగిసిన నాటినుండి ప్రత్యేకాధికారులు పాలన్ సాగుతుందని వారి పర్యవేక్షణ లేక పారిశుధ్యం పనులు సక్రమంగా జరగడ%శ్% లేదన్నారు. పలు గ్రామాలలో మల్టిపర్పస్ వర్కర్లు సెక్రెటర్ల మాట వినటం లేదని, వ్యక్తిగత పనులు చేసుకొంటున్నారని గ్రామస్తుల ఆరోపణలు వినిపిస్తున్నాయనీ పనులు చేపించి బాధ్యత సెక్రటర్లదేనని అన్నారు. గ్రామాలలో పారిశుధ్యం పనులు జాప్యం చేసిన, ప్రజలకు విషజ్వరాలు, డెంగ్యూ, మలేరియలాంటి రోగాలు వచ్చి చనిపోతే వారి బాధ్యత సంభందిత అధికారులదేనని ఏచ్చారించారు. ఇకనైనా మండలభివృద్ధి అధికారి మండల వ్యాప్తంగా పర్యవేక్షణ చేయాలని, విషజ్వరాలు ప్రబలకుండా డాక్టర్లు చూడాలని రోగాల బారిన వున్న అనుమానితులకు రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేయాలని ,అవసరం వున్న చోట మెడికల్ క్యాంపులు నిర్వహించుటకు ప్రభుత్వాన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షులుగా జూపాటి శ్రీనివాస్ రావు



ఏనుకూరు సూర్య మేజర్ న్యూస్ :
నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడుగా జూపాటి శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ఏనుకూరులో ఆ సంఘం జిల్లా బాధ్యులు నంద్యాల నరసింహారావు రావులపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా జూపాటి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులుగా రావులపాటి నరసింహారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా కొంగర వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా కుదురుపాక నాగేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శిగా నిడిగొండ రమేష్ ఉపాధ్యక్షులుగా ఇమామ్ బాబు ఎన్నుకున్నారు. నాయి బ్రాహ్మణ సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుదురుపాక దర్గయ్య కుదురుపాక వెంకటేశ్వర్లు మండల నాయకులు ఉప్పెర్ల సాయి భార్గవ్ మంచి కంటి వెంకటనారాయణ గురజాల నరసింహారావు సుంకర వెంకటేశ్వర్లు పిల్లుట్ల రంజిత్ కుమార్ పులుగు పాటి వెంకటేశ్వర్లు జినుగుపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# విదేశాల్లోని తెలంగాణ వలస కార్మికుల రక్షణకు కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి..?



-రాష్ట్రాలవారీగా గణాంకాలు తెలపండి..
-లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
-లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి

ఢిల్లీ: విదేశాల్లో ఉన్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన వలస కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి రక్షణకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేంటి..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. శుక్రవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రాల వారీగా వలస కార్మికుల గణాంకాల వివరాలను కోరారు. దీనికి కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.

**విదేశాల్లో ఉన్న తెలంగాణ కార్మికులు 45,000 మందికి పైనే..**

ఇమ్మిగ్రేషన్ చెక్ రిక్వెస్ట్ ( ఈసిఆర్) పాస్ పోర్ట్ లను కలిగి ఉన్న..18 కేటగిరీ దేశాల్లో ఉపాధికి వెళ్ళిన భారతీయ కార్మికుల ఈ – మైగ్రేట్ పోర్టల్ ద్వారా మంత్రిత్వ శాఖ పూర్తి డేటాను సేకరిస్తుందని.. విదేశాంగ శాఖ సహాయ మంత్రి తెలిపారు. ఇలా.. ఇతర దేశాల్లో వివిధ పనులు చేసుకుంటున్న భారతీయ కార్మికులు ఈ ఏడాది గణాంకాల ప్రకారం 16,06,964 మంది ఉన్నారని.. ఇందులో తెలంగాణకు సంబంధించి 2020లో 2,984 మంది ఉండగా ఆ సంఖ్య 2025 నాటికి 45,213కు చేరినట్లు పేర్కొన్నారు.

**భద్రతకు కాన్సులేట్ ఎప్పుడూ సిద్ధమే..**

విదేశాల్లో ఉన్న తెలంగాణ కార్మికులతో సహా.. అన్ని రాష్ట్రాల వారి భద్రత, రక్షణకు రాయబార కార్యాలయం ( కాన్సులేట్) పనిచేస్తుందని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. ఈ-మెయిల్, అత్యవసర ఫోన్ నెంబర్లు, వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా సంప్రదించగానే.. స్పందించేందుకు ప్రత్యేక విభాగాలు, దుబాయ్, రియాద్, జెడ్డా, కౌలాలంపూర్ కీలక ప్రదేశాల్లో భారతీయ సహాయత కేంద్రాలు కూడా ఉన్నాయని తెలిపారు. కార్మికుల పని ప్రదేశాలను పరిశీలించి, అక్కడ యజమానులతో సంప్రదించి సూచనలు చేస్తాయని తెలిపారు.

**మహిళా కార్మికుల పక్షాన ప్రత్యేక రిక్రూట్ ఏజెన్సీలు**

విదేశాల్లో పనులకు వెళ్లే.. మన దేశ మహిళా కార్మికులను నియమించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం రిక్రూటింగ్ ఏజెన్సీ లకు మాత్రమే అధికారం ఇచ్చినట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. కష్టాల్లో ఉన్న భారతీయ పౌరులకు ఆర్థిక, చట్టపర సహాయం అందించేందుకు ఇండియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ ఫండ్ ( ఐ సిడబ్ల్యుఎఫ్) వినియోగించుకుని.. అత్యవసర సమయాల్లో మన దేశానికి రప్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): మండలంలోని చొప్పకట్ల పాలెం గ్రామంలో శుక్రవారం పొలం పనులకు వెళ్లిన ఓ రైతు ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన పర్సగాని బుచ్చయ్య (55) తనకున్న మూడు ఎకరాల భూమిలో పంటలను సాగు చేసి జీవనం సాగిస్తున్నాడు. మగాణి భూమిలో నాటు వేసేందుకు గానూ ముందస్తు పనుల్లో బాగంగా గెట్లు చెక్కేందుకు వెళ్లాడు. పనులు ముగించుకొని వంటి పై మట్టిని శుభ్రం చేసుకునే క్రమంలో అతని పొలంలోనే ఉన్న వ్యవసాయ బావిలోకి దిగాడు. వర్షాలకు నీళ్లు నిండుగా ఉండటంతో ప్రమాద వశాత్తు కాలు జారి లోతులోకి వెళ్లాడు. ఈత రాకపోవడంతో మృతి చెందాడు. చుట్టు పక్కల రైతులు చూసి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## వంగవీడు జవహర్ లిఫ్ట్ శంకుస్థాపన కు ప్రజలు భారీ ఎత్తున తరలి రావాలి



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–
వంగవీడు గ్రామం వద్ద జవహర్ లిఫ్ట్ శంకుస్థాపన కార్యక్ర మానికి ఎరుపాలెం మండలం నుండి ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధుర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎరుపాలెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం మాట్లాడారు. వంగవీడు గ్రామం వద్ద.రూ 630.3 కోట్ల... జవహర్ లిఫ్ట్ ఎత్తిపోతల, శంకుస్థాపన పనులకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం చేస్తారు అని అన్నారు. ఎర్రుపాలెం మండలానికి, ఎన్ఎస్పి కి..సెకండ్ జోన్ గా మార్చుటకు తలపెట్టిన జోహార్ లిఫ్ట్ శంకుస్థాపన రేపు 10 వ తారీఖున శంకుస్థాపన తలపెట్టినున్నట్లు అన్నారు . నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, హాజరవుతున్నారని అన్నారు. భారీ బహిరంగ సభ జరుగుతుందని పెద్ద ఎత్తున ఎరుపాలెం మండలం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు. ఉదయం 10 గంటలకు మీనవోలు సెంటర్ కి చేరుకోవాలని, వంగవీడు కి 11:30 గంటలకు ఉండాలని అన్నారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, అనుమోలు. వెంకట కృష్ణారావు, కంచర్ల వెంకట నరసయ్య, షేక్ ఇస్మాయిల్,కడియం శ్రీనివాసరావు, మల్లెల లక్ష్మణరావు, యన్నం పిచ్చిరెడ్డి, పసుపులేటి వెంకట్ నారాయణ ,కర్నాటి సుధాకర్ రెడ్డి, దేవరకొండ రాజీవ్ గాంధీ, గుర్రాల పుల్లారెడ్డి,పంబి సాంబశివరావు, మొగిలి అప్పారావు, దేవరకొండ చిరంజీవి, శీలం వెంకటరామిరెడ్డి, దేవరకొండ రవి, నంద్రు జనార్ధన్,ఎస్. కిషోర్, భాస్కర్, తదితరులు ఉన్నారు.

## గౌతమి కాన్సెప్ట్ స్కూల్లో ముందస్తు రాఖి వేడుకలు



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్
విద్యార్థులంతా స్వయంగా రాఖీలను తయారు చేసుకుని.. సోదరసోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సంబరాలను విద్యార్థులు ముందస్తుగా జరుపుకున్నారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలోని గౌతమి కాన్సెప్ట్ స్కూల్ లో శుక్రవారం విద్యార్థులు రాఖీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులు తమ ఇంటి వద్ద నుండి స్వయంగా రాఖీలను తయారు చేసుకుని తీసుకువచ్చి.. విద్యార్థులకు విద్యార్థినిలు రాఖీలు కట్టి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రాఖీ పండుగ విశిష్టతను గురించి పాఠశాల ప్రిన్సిపల్ ఉడుగు అప్పారావు మాట్లాడుతూ..రాఖీ బంధం అనేది విద్యార్థులతో స్నేహం, సోదర, సోదరి భావం ఐక్యతను పెంపొందిస్తుంది అన్నారు. రాఖీ కట్టుకోవడం, బహుమతులు పంచుకోవడం ద్వారా విద్యార్థుల మధ్య స్నేహానుబంధం పెరుగుతుందన్నారు. ఈ పండగ యొక్క ప్రాముఖ్యత, సాంస్కృతిక విలువలను విద్యార్థులు తెలియజేయడం ఎంతైనా అవశ్యకత ఉందన్నారు. రాఖీ పండగ అనేది " నీకు నేను రక్ష,నాకు నీవు రక్ష " మనమందరం దేశాన్ని రక్షణ వంటి నినాదంతో విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## వైరా లో ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజలు







వైరాసూర్యమేజర్ న్యూస్::
శ్రావణ మాసంలో, పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున జరుపుకునే పవిత్ర వ్రతం. ఈ వ్రతం లక్ష్మీదేవిని పూజించి సంపద, సౌభాగ్యం, కుటుంబ శ్రేయస్సు పొందేందుకు మహిళలు భక్తి భరితంగా ఆచరించారు ఈ వ్రతం కేవలం పెళ్లైన మహిళలకే పరిమితం కాకుండా పెళ్లి కాని యువతులు కూడా భక్తితో వ్రతం నిర్వహించారు.తల్లిదండ్రుల ఇంటి శ్రేయస్సు కోసం, మంచి భర్త దొరకాలని కోరుతూ అమ్మాయిలు వ్రతం చేయడం చాలా మంచిదని .వ్రతంలో పురుషులు కూడా పాల్గొన్నారు ప్రధానంగా మహిళలుఈవ్రతంచేస్తారు.వయసువివాహ పరిస్థితి ఈ వ్రతానికి అడ్డుకాదు,భక్తిముఖ్యము.లక్ష్మీదేవి ఆశీర్వాదంతో సౌభాగ్యం, ఐశ్వర్యం, సంతానం, కుటుంబ శాంతి కోసం.ఇంట్లో సంపద, సుఖసంతోషాలు నిలవాలని.కుటుంబంలో శ్రేయస్సు, ఐశ్వర్యం పరమంగా ఉంటుందని నమ్మకతో పూజలు నిర్వహించారు ఉదయాన్నే లేచి స్నానం చేసి శుభ్రంగా.పూజా గదిని శుభ్రం చేసి, అమ్మవారి ప్రతిమను అందంగా అలంకరించి కలశం పెట్టిపూలతో పూజలు నిర్వహించారు.ఇష్టమైన వంటకాలు (పాయసం, చక్కెర పొంగలి, లడ్డు వంటివి) అమ్మవారికి నివేదించారువ్రతం ముగిసిన తర్వాత ముత్తైదువులకు తాంబూలం అందించారు కోదండ రామాలయం అర్చకులు పురాణం వృత్తాంతం వివరిస్తూశివుడు పార్వతీదేవికి ఈ వ్రతం మహిమ వివరించి పరమేశ్వరుడు , ఈ వ్రతం చేసి చారుమతి అనే భక్తి స్త్రీ సౌభాగ్యంతో జీవించిందని చెప్పడం ద్వారా వ్రతానికి ఉన్న గొప్పతనం ఉందని వివరించారు వరాల తల్లి వరలక్ష్మి దేవి అనుగ్రహం కోసం ప్రతి మహిళా తమకు తోచిన విధంగా పూజలు నిర్వహిస్తారని ఈ రోజున వరలక్ష్మి దేవిని భక్తి శ్రద్ధతో పూజిస్తే అమ్మవారి అనుగ్రహంతో పాటు సిరిసంపదలు కలుగుతాయని వివరించారు.

# కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చీఫ్ విజిలెన్స్ అధికారి

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓసి, జెవిఆర్ ఓ.సి, జెవిఆర్ సి.హెచ్.పి, కొత్తగూడెం జిఎం కార్యాలయంలో వివిధ విభాగాధిపతులతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాధావత్ వెంకన్న సమీక్ష నిర్వహించారు. సింగరేణిలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా కొత్తగూడెం ఏరియాను సందర్శించడం జరిగింది ముందుగా వారిని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కొత్తగూడెం ఏరియా తరపున పూల మొక్క,శాలువాతో





ఘనంగా స్వాగతించారు. అనంతరం కిష్టారం ఓసీ అలాగే జేవిఆర్ఓసి ఉపరితల గనుల మ్యాపుల ద్వారా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్, సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఉపరితల గనుల వివరాలను వివరించారు.ఈ సందర్భంగా జిఎం నూతనంగా అనుమతులు వచ్చిన ప్రాజెక్టు వికె ఓ.సి ఉపరితల మైన్ వివరాలను, వాటి రికార్డులను వివరించారు.అనంతరం వారు కిష్టారం ఓసీ, జెవిఆర్ ఓ.సిలను సందర్శించి వ్యూ పాయింట్ నుండి బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించి అక్కడ జరుగుతున్న రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.ఎం ఎం.షాలేం రాజు ని అడిగి తెలుసుకున్నారు. బొగ్గు నాణ్యతను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజువారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలన్నారు. బొగ్గు నాణ్యత సామర్థ్యం ఉత్పతి ఐయే లాగా చూడాలని అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలతో బొగ్గు ఉత్పత్తి తీయాలని సూచించారు. అనంతరం కిష్టారం ఓసి, జేవిఆర్ ఓసిలలో ప్లాంటేషన్ చేశారు.అనంతరం జెవిఆర్ సి.హెచ్.పి లోడింగ్ పాయింట్ ను సందర్శించి సి.హెచ్. పి నందు రైలు మార్గం ద్వారా జరుగుతున్న బొగ్గు రవాణా గురించి, సైలో బంకర్ నుండి దుమ్ము ధూళి వెలువడకుండా తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలించారు బొగ్గు రవాణాను చేయాలని, బొగ్గు గ్రేడ్ లను పరిశీలించి నాణ్యమైన బొగ్గును సరఫరాచేయాలనీ సంబంధిత అధికారులకు సూచించారు.కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల శాఖాధిపతులను, అధికారులు వారిని పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో ప్రతి ఒక్కరూ అంకితభావం పనిచేసి, సంస్థ పురోభివృద్ధిలో భాగస్తులు అవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జేవిఆర్ ఓసి ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ఎంవి. నరసింహారావు, జెవిఆర్ సి.హెచ్.పి డీజీఎం (ఈ,ఎం) కె. సోమశేఖర్, డీజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డీజీఎం (ఐఈడి) ఎన్. యోహాన్, కొత్తగూడెం ఏరియా ఇతర విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# ధార్మికతతోనే సమాజ సంస్కరణ సాధ్యం

**జవాబుదారీతనం తోనే ఉత్తమ శాంతియుత సత్సమాజ నిర్మాణం**

**జమాతే ఇస్లామి హింద్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు**

**డాక్టర్ ఖాలిద్ ముబష్షీరిల్ జఫర్**





లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – భౌతిక వాద దృక్పథంతో నేడు సమాజంలో మానవతా విలువలు మంట కలిసి పోతున్నాయని జమాతే ఇస్లామి హింద్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఖాలిద్ ముబష్షీరుల్ జఫర్ అన్నారు.నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం మదువన్ కన్వేషనల్ హాల్ లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో మనం ఎంతగా అభివృద్ధి చెందిన సమాజం లో చెడులు కూడా అంతే వేగంగా సమాజం వినాశం వైపు కొనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు మంచి నీళ్ళ లభించడం చాలా కష్టం.కానీ మద్యం ఏరులై పారుతుంది.వివాహ బంధాలు విచ్చిన్నం అవుతున్నాయి.ఆన్లైన్ వ్యవస్థ నేడు యువతను చెడు నడత వైపు .స్వాతంత్ర్య వచ్చి 78 సంవత్సరాలు గడిచిపోయినా నేటికీ 80 శాతం మంది పేదరికం లో ఉండడం సిగ్గుపడాల్సిన విషయం.. దీనికి కారణం ప్రజా సేవ పేరుతో నేడు రాజకీయ నేతలు అధిక శాతం ధనవంతులే. స్వార్థ పరులే, .జమాతే ఇస్లామి హింద్ కార్యకర్తలు సమాజ సంస్కరణ కోసం కృషి చేయాలని కోరారు.దేవుడు ఉన్నాడు అని ఆయన ఒక్కడని నమ్మే ముస్లింలు కుల మతాలకు అతీతంగా సమాజం లోని చెడును దూరం కోసం కృషి చేయడమే నిజమైనా దైవ భక్తి అని అన్నారు. సమాజం లోని ప్రతి రంగంలో ముఖ్యం గా పేదరికానికి దిగువ నున్న వారి అవసరాలు తీర్చే ప్రయత్నం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఫహీముద్దీన్, జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్ ఖాన్, షరీఫ్, పట్టణ అధ్యక్షులు షారుఖ్ యజ్దానీ, జహంగీర్ షరీఫ్, రబ్బానీ, అబ్దుల్ బాసిత్, ఆబీద్ , షేహనాజ్ , సపూరా, పర్వీన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా చూడడానికే స్మార్ట్ రైడ్ యాప్

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – ఆటో ప్రయాణికులకు, ద్విచక్ర వాహన దారులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడడానికే యాప్ ను రూపొందించారని, అందరూ ఈ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణానికి చెందిన కే . నరేష్ ఆధ్వర్యంలో స్మార్ట్ రైడ్ యాప్ పేరుతో యాప్ ను రూపొందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాప్ వలన ప్రయాణికుల రవాణా సౌకర్యాలు మెరుగు పడతాయన్నారు. యాప్ నిర్వహణ రెండు నెలలు ఉచితంగా ఉంటుందని, నిర్వాహకులు అభినందనీయులని కొత్వాల అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కొత్వాల, కాంగ్రెస్ నాయకులను శాలువా, పూలదండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, సిపిఐ నాయకులు ఇరుకులపాటి సుధాకర్, బొల్లం కిరణ్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, గంధం నరసింహారావు, పులి సత్యనారాయణ, అజిత్, రమేష్, వేణు, ఆరిఫ్, సాయి, భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్" టాబ్లెట్ వేయాలి

**ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి**



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) – అంతర్జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం" సందర్భంగా 19 సంవత్సరాల లోపు వయసుగల పిల్లలు అందరికీ "ఆల్బెండజోల్" టాబ్లెట్ వేయాలని ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారుల తో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి తీసుకోవలసిన చర్యలపై సూచనలు చేసారు. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు సగం టాబ్లెట్, 2 నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలకు ఒక టాబ్లెట్ వేయాలని, అన్ని అంగన్వాడి సెంటర్లు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో ఈ టాబ్లెట్లు వేయటానికి ఏర్పాటు చేయాలని సూచించారు. ఎవరైనా విద్యార్థులు 11వ తేదీ హాజరు కానట్లయితే వారిని గుర్తించి 18వ తేదీన వారికి టాబ్లెట్ వేయాలని ఒక్క విద్యార్థి కూడా మిస్ కాకుండా చూడాలని తెలిపారు.ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మూర్తి , సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, డాక్టర్లు ప్రతాప్, రాజు, కృష్ణకుమారి ఇతర అధికారులు ప్రసాద్, నాగమణి, రామిరెడ్డి పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో కోల్ ఇండియా కబడ్డీ పోటీలను నిర్వహించాలి

**ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – కోల్ ఇండియా కబడ్డీ పోటీలు ఈ సంవత్సరం నిర్వహించుకునే అవకాశం సింగరేణికి వచ్చిందని, సింగరేణి ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించాలని ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ కోరారు. ఈ మేరకు శుక్రవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ రానున్న కాలమంతా సింగరేణి యందు ఆటల పోటీల పండుగ ఉందని, కొత్తగూడెం ఏరియా పుట్టిన దగ్గర నుండి స్పోర్ట్స్ కోల్ ఇండియా పోటీలు నిర్వహించలేదన్నారు. కొత్తగూడెం ఏరియా క్రీడ ప్రదేశాలు, అత్యుత్తమ క్రీడాకారులకు కొదవలేదని, కావున వారి సహకారాన్ని తీసుకొని ఈసారి కబడ్డీ పోటీలను కొత్తగూడెం నిర్వహించాలని జీఎంను కోరినట్లు తెలిపారు. శానుకూలంగా స్పందించిన జనరల్ మేనేజర్ ఎం.షాలేంరాజు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని తెలియజేశారు.

# ఎస్ అండ్ పి సి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు పాత ఖాకి యూనిఫామ్‌నే కొనసాగించాలి

### డ్రెస్ అలవెన్స్ సింగరేణి యాజమాన్యమే భరించాలి

### సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు భూక్య రమేష్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)** – సింగరేణిలో పనిచేస్తున్న ఎస్ అండ్ పిసి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కు ప్రస్తుతం ధరిస్తున్న ఖాకీ యూనిఫామ్ నే కొనసాగించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రకాశం స్టేడియంలో జరిగిన ఎస్ అండ్ పి సి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ వద్ద జరిగిన సమావేశంలో భూక్య రమేష్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు ఖాకీ యూనిఫామ్ నే ధరిస్తున్నారని అన్నారు . ఖాకీ యూనిఫాం లో పట్ల నిజాయితీ ,నిబద్ధత, రక్షణ కలిసి ఉంటాయని ఖాకీ యూనిఫామ్ నే



కొనసాగించడం వల్ల మరింత బాధ్యత పెరుగుతుందన్నారు. ప్రైవేటు సెక్యూరిటీ సంస్థ బడా కాంట్రాక్టర్ ల సొంత పెత్తనాల వల్ల రంగులు మార్చి యూనిఫామ్లను అందించే పద్ధతిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో సింగరేణి సి అండ్ ఎండి ని త్వరలోనే కలుస్తామన్నారు. సంబంధిత అధికారులకు వినతి పత్రాన్ని అందజేసి యూనిఫామ్ నీ కాపాడుకుంటామని ఆయన అన్నారు . సింగరేణి సంస్థ మనుగడ కోసం రక్షణలో భాగంగా ఎస్ అండ్ పిసి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు చేస్తున్న సేవలు కష్టతరంతో కూడుకున్నప్పటికీ బాధ్యత కలిగిన కార్మికులుగా కొనసాగుతున్నారని ఈ సందర్భంగా సెక్యూరిటీ గార్డులను ఆయన అభినందించారు. సింగరేణి రక్షణకు సైనికుడిగా పని చేస్తున్న ఎస్ అండ్ పి సి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు ఖాకీ యూనిఫామ్ ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా యూనిఫామ్ని అలవెన్స్ రూ 6వేలు సింగరేణి యాజమాన్యమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ,క్రాంతి ,రాజేందర్, రవి చందు ,గణేష్ ,భాస్కర్ మరియు ఎస్ఎన్‌పిసి సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# మైనార్టీలు ప్రతిపక్షాల ఓట్లు గల్లంతు చేయడానికే ప్రత్యేక సమగ్ర సవరణ విధానం





### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.

### అప్రజాస్వామికంగా ఓట్లు తొలగింపు ప్రక్రియకు నిరసనగా సిపిఎం ఆందోళన

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)** – బీహార్లో ప్రతిపక్షాలు మైనార్టీల ఓట్లను గల్లంతు చేయడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఓటు సవరణ పేరుతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ విధానాన్ని తీసుకొచ్చిందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సర్ విధానానికి వ్యతిరేకంగా స్థానిక సిపిఎం కార్యాలయం నుండి ప్రదర్శనగా బయలుదేరి అమరవీరుల స్థూపం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీహార్లో అధికారంలోకి రావడం కోసం తమకు వ్యతిరేకంగా ఓట్లు పడతాయి అనుకున్న వారిని తొలగించే కుట్టలు కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు స్వతంత్ర సంస్థగా పనిచేయాల్సిన ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రత్యేక సమగ్ర సవరణ విధానం నేడు బీహార్ రేపు భారతదేశమంతట విస్తరిస్తుందని ఆరోపించారు ఇది నకిలీ ఓటర్లను తొలగించడం మాత్రమే కాదని భారత రాజ్యాంగంలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఓటు హక్కును తొలగించడమేనని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని ఆయన గుర్తు చేశారు. అభ్యుదయవాదులు ప్రజాస్వామిక వాదులు భారత రాజ్యాంగాన్ని రక్షించాలని అభివృద్ధి కాముకులు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఓటు సవరణ విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ విధానం భారత రాజ్యాంగ స్ఫూర్తి అయిన ప్రజాస్వామ్యంపై దాడి తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ కి వ్యతిరేకంగా సిపిఎం కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు జరుగుతున్న ఆందోళన తొలగించిన ఓట్లను పునరుద్ధరించే వరకు కొనసాగుతుందని అలాగే కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో సిపిఎం ముందుంటుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, రాష్ట్ర నాయకులు రాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం జ్యోతి, కే బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, గద్దం స్వామి, జిలకర పద్మ, మర్మం చంద్రయ్య, భూక్య రమేష్, వీర్ల రమేష్, రాంబాబు, నరేష్, మోరంపూడి శ్రీనివాస్, చిలకమ్మ, తదితరులు పాల్గొన్నారు.